

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ప్రకాశం
బాపట్ల
మంగళవారం | 27 మే 2025








కడపలో నిర్వహించనున్న తెలుగుదేశం రాష్ట్ర మహానాడు ప్రాంగణంలో మెడికల్ క్యాంపు, రక్తదాన శిబిరాన్ని సహచర మంత్రులు, ఎమ్మెల్యేలు, టిడిపి నేతలతో కలిసి పరిశీలించిన మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి

## అభివృద్ధిలో ఒంగోలును టాప్‌లో ఉంచాలి

### మున్సిపల్ అధికారులు, కార్పొరేటర్లు సమన్వయంతో పనిచేయాలి

### ప్రతి డివిజన్‌లో అభివృద్ధి పనులు ముమ్మరం కావాలి

### నగరంలో పారిశుద్ధ్యం మరింతగా మెరుగుపడాలి: ఎమ్మెల్యే దామచర్ల




ఒంగోలు, మేజర్‌న్యూస్ : అభివృద్ధిలో ఒంగోలు నగరాన్ని నం.1 స్థానంలో నిలపాలని ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ సూచించారు. సోమవారం ఉదయం నగరంలోని మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మున్సిపల్ అధికారులు, కార్పొరేటర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. పలు విషయాలుపై దిశా నిర్ధేశం చేశారు. ఒంగోలులో నగరంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. అభివృద్ధిలో ఒంగోలు నం.1 స్థానంలో నిలిపేలా చూడాలని కష్టపడి పని చేయాలని సూచించారు. ఓఎంసికి సంబంధించిన బకాయిలు వసూళ్ల చేయాలి. మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌లో బినామీలను గుర్తించి అసలైన లబ్ధిదారులకు అందజేయాలని సూచించారు. కరోనా హెచ్చరికల నేపథ్యం లో ఒంగోలులో పారిశుద్ధ్యం మరింతగా మెరుగుపడాలి. నగరంలో పరిశుభ్రత వాతా వరణంలో ఉండాలి. అధికారులు, కార్పొ రేటర్లు, ప్రజాప్రతినిధులు సమన్వయం తో పని చేస్తేనే ఒంగోలు మరింతగా అభివృద్ధి చెందుతోందని, ఆ దిశగా ముందుగా సాగాలని దామచర్ల సూచించారు. ఈ కార్యక్రమంలో మేయర్ గంగాడ సుజాత, కమిషనర్ వెంకటేశ్వర్లు, కార్పొరేటర్లు, మున్సిపల్ యంత్రాంగం ఉన్నారు.

## క్యాన్సర్ నివారణలో మరో ముందడుగు

### జిజిహెచ్‌లో అందుబాటులోకి అధునాతన ఇమ్యునోహిస్టో కెమిస్ట్రీ పరికరం

### వైద్య కళాశాల ప్రిన్సిపాల్, ఇంచార్జ్ సూపరింటెండెంట్ డాక్టర్ వై.ఏడుకొండలరావు




ఒంగోలు, మేజర్‌న్యూస్: జిజిహెచ్, వైద్య కళాశాల్లో ఇమ్యునోహిస్టోకెమిస్ట్రీ పరికరం అంబాటులోకి రావడం ప్రకాశం జిల్లా వాసుల అదృష్టం అని, కాన్సర్‌పై పోరులో ఈ పరికరం బహుముఖ పాత్ర పోషిస్తుందని డా.వై.ఏడు కొండలరావు అన్నారు. వైద్య కళాశాలలో పిజి నిధులతో సేకరించిన 40 లక్షల విలువైన ఇమ్యునోహిస్టో కెమిస్ట్రీ పరికరాన్ని ప్రారంభిం చారు. అనుమానం వున్నా లేదా ఎలాంటి రకమైన క్యాన్సర్ సోకిందన్న విషయం ఈ పరికరం ద్వారా తెలుస్తుందన్నారు. ఇమ్యునోహిస్టోకెమిస్ట్రీ క్యాన్సర్ నిర్ధారణ, దశ, చికిత్సలో కీలకపాత్ర పోషిస్తుందని, క్యాన్సర్ వ్యాధిని నివారించడానికి చికిత్సకు, గుర్తింపు అవసరం అన్నారు. క్యాన్సర్ కణాలలోని నిర్దిష్ట పాయింట్స్ గుర్తించడంలో ఐహెచ్‌సి సహాయపడుతుందని, వైద్యులు క్యాన్సర్ రకం, ఉపరకాన్ని కచ్చితంగా నిర్ధారించడానికి, చికిత్సకు అది ఎలా స్పందిస్తుందో అంచనా వేయడానికి ఈ ఐహెచ్‌సి పరికరం పాథాలజిస్టులకు సహాయపడుతుందని తెలిపారు. రొమ్ము, ఊపిరి తిత్తుల క్యాన్సర్‌లో ఉన్న పలు రకాల క్యాన్సర్ వ్యాధిలో ఈ రకమైన క్యాన్సర్ సోకిందో ఈ పరికరం ద్వారా తెలుసుకోవచ్చు. ఈ పరికరం జిల్లా ప్రజలకు అందుబాటులోకి వచ్చిందని, ఈ విషయాన్ని గుర్తించి ప్రజలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవా లని కోరారు. ప్రివెంటివ్ ఆంకా లజి, సర్జికల్ ఆంకాలజి విభగా లను సంప్రదిస్తే అవసరమైన వారికి ఐహెచ్‌సి ద్వారా పరీక్షలు నిర్వహిస్తార న్నారు. ఈ అవకాశం జిల్లాలోని ప్రజలే కాకుండా ఇతర వైద్య రంగంలో వున్న సంస్థలు ఈ సేవలను ఉపయోగించుకునే వెసులుబాటు కల్పించామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ సూపరిం టెండెంట్ డా.ప్రభాకరరావు, హెచ్‌ఓడి డా.సుధాకర్, ఫీజియా లజి హెచ్‌ఓడి డా.దుర్గ దేవి, అనాటమీ హెచ్‌ఓడి డా.సుధాకర్ బాబు, కమ్యూనిటీ మెడిసిన్ డా.శ్రీదేవి, మైక్రోబ యాలజీ డా.పద్మ ప్రియ, సర్జికల్ ఆంకాలజిస్ట్ డా.కిషన్‌బాబు పాల్గొన్నారు.

## పొగాకు రైతులకు కష్టం రానివ్వం

### కంపెనీలతో మాట్లాడి కొనుగోలు చేసేలా చర్యలు

### రైతుల పట్ల చిత్తశుద్ధితో పనిచేస్తున్న కూటమి ప్రభుత్వం

### మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి



పొదిలి, మేజర్‌న్యూస్: పొగాకు రైతులకు ఏ కష్టం రాకుండా చూసు కోవడమే టిడిపి ప్రభుత్వ ధ్యేయమని మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి స్పష్టం చేశారు. సోమవారం ఆయన పొగాకు వేలం ప్రక్రియ పరిశీలించి అనంతరం విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో పొగాకు కొనుగోలు కంపెనీలతో మాట్లాడి ఎక్కువ శాతం కొనుగోలు చేసేలా చేసామన్నారు. పొగాకు బోర్డులో 11 మినియల్ల సాగుకు బోర్డు అనుమతినిస్తే రైతులు 18 మినియల్లా పొగాకు పండించారని చెప్పారు. పొగాకు రైతులు ఎంత పొగాకు పండించారో వారికి నష్టం కలగకుండా వ్యాపారులు కొనుగోలు చేసేలా చర్యలు చేపట్టామని తెలిపారు. పొగాకు రైతుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని పేర్కొన్నారు. రాష్ట్ర మంత్రులు అచ్చెన్నాయుడు, గొట్టిపాటి రవి, డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామిలు పొగాకు కంపెనీలతో మాట్లాడి కొనుగోల ప్రక్రియ వేగవంతం చేశారన్నారు. పొగాకు రైతులు ఎంత పండించారో అంతా అమ్ముకునే విధంగా టిడిపి ప్రభుత్వం సర్వవిధాలుగా ప్రయత్నిస్తుంటే ప్రతిపక్ష పార్టీ విమర్శలు చేయడం సిగ్గుచేటు అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం రైతులకు అన్యాయం జరగకుండా చూస్తుంటే వైసీపీ నాయకులు ఎందుకు రాద్ధాంతం చేస్తున్నారో తనకు అర్థం కావడం లేదని చెప్పారు. పొగాకు రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు. ప్రతిపక్షాలు చెప్పే మోసపూరిత మాటలను పొగాకు రైతులు నమ్మవద్దని ఆయన హితువు పలికారు. సమావేశంలో రాష్ట్ర, మండల, పట్టణ, టిడిపి నాయకులు, రైతు సంఘం నాయకులు, పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.



## 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం

ఒంగోలు, మేజర్‌న్యూస్: యోగా దినోత్సవంలో ప్రజల భాగస్వామ్యం పెంపుపై మరింత దృష్టి పెట్టాలని అధికారులకు జిల్లా కలెక్టరు ఏ.తమీమ్ అన్సారియా చెప్పారు. సోమవారం ప్రకాశం భవనం నుంచి మండల స్థాయి అధికారులతో ఆమె ప్రత్యేక వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నిర్వహించే యోగాసనాలలో మన జిల్లాలో 10 లక్షల మంది పాల్గొనేలా రిజిస్ట్రేషన్స్ చేయించాలని చెప్పారు. ప్రస్తుతం 4 లక్షల మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారని అధికారులు చెప్పగా, లక్ష్యం దిశగా దృష్టి సారించాలని చెప్పారు. జెసి ఆర్.గోపాలకృష్ణ మాట్లాడుతూ వచ్చే నెల 2, 8, 15 తేదీల్లో ప్రత్యేక ఇతివృత్తాలతో పర్యాటక ప్రాంతాలైన త్రిపురాంతకం ఆలయం, పాకల బీచ్, కొత్తపట్నం బీచ్‌లలోనూ భారీస్థాయిలో యోగాసన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలియజేశారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# తాత్కాలిక నివాసాల్లో ఉంటున్న కుటుంబాలను ఆదుకోవాలి



రేపల్లె, మేజర్‌న్యూస్: బేతపూడిలో రోడ్డు పక్కన తాత్కాలిక నివాసాల్లో ఉంటున్న 4 పేద కుటుంబాలు ఇళ్లు తొలగించవద్దనీ, అధికారులు వేధింపులు ఆపాలని గ్రామంలో పేదలందరూ కలిసి తాహాసిల్దార్ ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం తహసిల్దార్ శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో సీపీఎం రేపల్లె పట్టణ కార్యదర్శి సి హెచ్. మణిలాల్ మాట్లాడుతూ పేదలు అనేక సంవత్సరాలు నుండి ఆర్ అండ్ బి రోడ్డు పక్కన భూములో తాత్కాలిక నివాసాలు ఏర్పరచుకుని ఉంటున్న నేపథ్యంలో ఈ 6 నెలలు కాలంలో వెనుక స్థలానికి సంబంధించినా యజమాని మాజీ ప్రజాప్రతినిధి కుటుంబం వారు మా ముందు ఎవరూ ఉండకూడదు ఇల్లు తొలగించాలంటూ నివాసాలు ఉంటున్న వారిని బెదిరిస్తున్నారని ఆరోపించారు. అధికారులకు పిటిషన్ లు ఇస్తున్నారు,వీళ్ల అందరికి ఇళ్లస్థలాలు ఉన్నవి అంటూ ప్రచారం చేస్తున్నారని నిరాశయులుగా ఉన్న పేదలా ఇళ్ల తొలగించాల్సిందే అంటూ వివిధ రూపాల్లో ఒత్తిడి చేయటం సమంజసం కాదన్నారు. ఇప్పటికే ఈ సమస్య మీద పంచాయతీ ఆర్ అండ్ బి అధికారులకు ప్రభుత్వ ఆస్తులకు ఎటువంటి ఇబ్బంది కలగజేయకుండా తాత్కాలికంగా నివాసం ఉంటున్నాము శాశ్వత నివాసాలు ఏర్పా టుచేసుకునే వరకు అవకాశం కల్పించాలని కోరారు. పేదలు వేడుకుం టున్నప్పటికీ అధి కారులు పలుసార్లు ఇల్లు తొలగిస్తామంటూ నోటీసులు ఇస్తున్నారు,పేదలు నివసిస్తున్న ఇళ్ళు కూలదయాలి అనుకుంటే ఐక్యంగా అందరం వారికి అండగా నిలబడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో బేతపూడి గ్రామ పేదలు సిపిఎం,జై భీమ్ పార్టీ నేతలు బి.భాస్కర్,కే. ఆశీర్వాదం, కేవీ.లక్ష్మణరావు, బాబురావు,శ్యామ్, కె.రమేష్ వివిధ ప్రజాసంఘాలు నేతలు బాధిత కుటుంబాలు వారు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎస్సీ పల్లెలకు స్థలాలను కేటాయించాలి



రేపల్లె, మేజర్‌న్యూస్: రేపల్లె డివిజన్ పరిధిలోని రేపల్లె వేమూరు నియోజకవర్గాలకు చెందిన స్మశాన వాటికలు లేని పల్లెలను గుర్తించి ఆయా గ్రామాలకు స్థలాలను కేటాయించాలని జై భీమ్ రావ్ భారత్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి దోవా రమేష్ రాంజీ సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో రేపల్లె ఆర్డీవో కు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం రమేష్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమలులోనికి వచ్చి 75 సంవత్సరాలు నడుస్తున్నప్పటికీ అనేక పల్లెలు నేటికీ స్మశాన వాటికలకు స్థలాలు లేక గట్టులు పుట్టలు డొంకల వెంబడి చనిపోయిన వ్యక్తులను ఖననం చేయవలసి రావడం శోచనీయమన్నారు.ఎస్సీ సబ్ ప్లాన్ చట్టం ద్వారా వేలకోట్ల రూపాయలను కేటాయిస్తున్నామని ప్రకటిస్తున్నప్పటికీ అధికారయంత్రాంగం ఆర్భాటమైనటువంటి ప్రకటనలు చేస్తున్నప్పటికీ స్మశాన వాటికలకు స్థలాలను కొనివ్వడానికి ఒక్క రూపాయిని కూడా ఖర్చు చేయకపోవడం ఎస్సీల పట్ల పాలక ప్రభుత్వాలకి ఉన్నటువంటి వివక్షతా వైఖరికి నిదర్శనం అన్నారు. రెవిన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి రేపల్లె డివిజన్ పరిధిలో స్మశాన వాటికలకు స్థలాలు లేని గ్రామాలను గుర్తించి వాటికి స్థలాలు కేటాయించడానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు నేరుసు వెంకటరావునాయుడు రేపల్లె మండలం కన్వీనర్ కర్రా బాబురావు పట్టణ నాయకులు తురిమెళ్ళ శ్యామ్ పాల్గొన్నారు తురిమెళ్ళ శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

## పకృతి వ్యవసాయంలో రైతులకు లాభం



రేపల్లె, మేజర్‌న్యూస్: పకృతి వ్యవసాయం వల్ల రైతులకు మంచి దిగుబడులతో పాటు ఆరోగ్యం కూడా అందించవచ్చు అని పకృతి వ్యవసాయ శాఖ మండల ప్రాజెక్ట్ రిసోర్స్ పర్సన్ వినయ్ కుమార్ సూచించారు. రేపల్లె మం ఉప్పూడి పంచాయతీ దగ్గర ప్రకృతి వ్యవసాయ శాఖ సిబ్బంది నవధాన్యాల సాగు కోసం 15 క్వింటాలు 21 రకాల విత్తనాలను కలిపి 12 కేజీ ల విత్తన బ్యాగులు తయారు చేసి రైతులకు అందజేశారు.

**ఒక్కో బ్యాగ్ ఖరీదు 1200**

నవధాన్యాల సాగువలన ( పచ్చిరొట్ట పంట లేదా పి ఎం డి ఎస్ ) పంట వలన భూమి గుల్లభారుతుంది భూమి నీరు పీల్చుకునే సామర్థ్యం పెరుగుతుంది అలాగే ఎరువుల వాడకం తగ్గుతుంది అధిక దిగుబడి పొందవచ్చు అన్నారు. జీవవైవిద్యత పెరుగుతుంది అని తెలియజేశారు కాబట్టి ప్రతి రైతు ఖరీఫ్ సీజన్ మే, జూన్ లో పచ్చిరొట్ట పంటలు పొలాల్లో వేయాలని తెలియజేశారు.ఈ విధానము లో ఎంప్టీ ప్రసాద్ ఐ సి ఆర్ పి వెంకటేశ్వర్లు, విజయ్ లక్ష్మి, సామ్రాజ్యం, రైతులు పాల్గొన్నారు.

## విద్యుత్తు స్తంభం కూలి దెబ్బతిన్న టిఫిన్ దుకాణం



చీరాల, మేజర్‌న్యూస్: గాలి వాన బీభత్సానికి చీరాల మండలం లోని కొత్తపాలెం గ్రామం పంచా యతీ పాత ఊరులో మల్లికార్జున రెడ్డికి చెందిన టిఫిన్ దుకాణంపై ఓ విద్యుత్ స్తంభం కూలడంతో టిఫిన్ దుకాణం రేకులు పగిలిపోయాయి. విద్యుత్ తీగలు తెగి ఒక్కసారిగా పెద్ద శబ్దం రావడంతో చుట్టుపక్కల ప్రజలు భయాందోళన చెందారు. అయితే స్తంభ విరిగిపడిన విద్యుత్ అధికారులు ఎంతవరకు ఈ ఘట నపై స్పందించకపోవడంతో స్థానిక ప్రజలు విమర్శలు చేస్తున్నారు.

## దళిత రైతు అని అధికారులు చిన్న చూపు



రేపల్లె, మేజర్‌న్యూస్: దళిత రైతు కుటుంబం పై అగ్రవర్ణాల వారు అనేకమార్లు దాడులు చేసి గత 40 సంవత్సరములు నాడు ప్రభుత్వం వారు ఇచ్చిన సాగు భూమిని అన్యాయంగా ఆక్రమించి పొలం మధ్యలో గుండా రోడ్డు వేశారని భట్టిప్రోలు మండలం పెసర్లంక గ్రామానికి చెందిన దళిత రైతు యన్నం సురేష్ ఆర్డీవో వద్ద ఆవేదన వ్యక్తం చేశారు సోమవారం ప్రజా ఫిర్యాదుల వేదికలో ఆర్డీవోకు వినతి పత్రం అందజేశారు అనంతరం సురేష్ మాట్లాడుతూ రెవెన్యూ పోలీస్ అధికారులు చుట్టూ అనేకమార్లు తిరిగినప్పటికీ ఏ ఒక్క అధికారి కూడా పట్టించుకోలేదని భట్టిప్రోలు పోలీసులపై జిల్లా పోలీస్ కంప్లైంట్ ఆథార్టి గుంటూరు వారికి ఫిర్యాదు చేయగా అక్రమంగా రోడ్డు వేసిన 16 మంది నిందితులపై కేసు నమోదు చేయడం జరిగిందని పొలం కు మధ్యలో గుండా రోడ్డు వేయటం వలన ఇటీవల కురుస్తున్న అధిక వర్షాలకు పొలంలో అధిక నీరు చేరి మామిడి మొక్కలు, ఆకుకూరలు, పశుగ్రాసం పూర్తిగా దెబ్బ తినే పరిస్థితిలో ఉన్నాయని ఆ వర్షపు నీరు ఇలాగే ఉంటే దళిత రైతునైన నేను అధిక మొత్తంలో నష్టపోతానని దళిత రైతునైన నాయందు దయవుంచి నా పొలంలో అక్రమంగా వేసిన రోడ్డు తొలగించి పొలంలోని నిల్వ ఉన్న వర్షపు నీరు బయటకు వెళ్లే విధంగా చేసి నాకు న్యాయం చేయాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు వారి ఆర్డర్ ఉండి ఆంధ్రప్రదేశ్ ఎస్సీ కమిషన్ చైర్మన్ వారి ఆదేశాలు ఉండి అనేక పర్యాయాలు రెవిన్యూ అధికారులకు అర్జీలు పెట్టుకున్నప్పటికీ నేను దళిత రైతును అని పట్టించుకోలేదని ఇప్పుడు నా పొలంలోని వర్షపు నీరు బయటకు వెళ్లకపోతే పూర్తిగా పంట నష్టం వాటిల్లుతుందని నాకు పంట నష్టం గనుక జరిగితే ఆత్మహత్యే శరణ్యమని కావున ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు స్పందించి దళిత రైతునైన నాకు న్యాయం చేయాలని విలేకర్ల ముందు సురేష్ ఆవేదన వ్యక్తం చేశారు.

## చిన్నారిని ఆశీర్వదించిన ఇంచార్జి దద్దాల



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలోని హుస్సేన్ పురం పంచాయితీ పద్మాపురం గ్రామంలో లక్కిరెడ్డి నారా యణరెడ్డి, ఆదిలక్ష్మి కుమార్తె పూజిత రెడ్డి పుష్పాలంకరణ వేడుకకు హాజరై చిన్నారిని వైయస్ఆర్‌సీపీ కనిగిరి ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ హాజరయ్యారు. ఈ కార్యక్ర మంలో లక్కిరెడ్డి రమణారెడ్డి, బోయల రామకృష్ణారెడ్డి, చిల కల నారాయణరెడ్డి, నేలటూరి వెంకటరెడ్డి, బసిరెడ్డి సుబ్బారెడ్డి, రాష్ట్ర ఎస్సీ సెల్ జనరల్ సెక్రటరీ కటికల వెంక టరత్నం, జిల్లా అధికార ప్రతినిధి గాంద్లపర్తి ఆదినారాయ ణరెడ్డి, బసిరెడ్డి సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహానాడును విజయవంతం చేద్దాం

**- ప్రకాశం జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ శ్యామల కాశిరెడ్డి**




వెలిగండ్ల, మేజర్‌న్యూస్: నందమూరి తారక రామారావు జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రతిష్టాత్మకంగా ఈ నెల 27, 28, 29 తేదీల్లో కడపలో జరుగనున్న మహానాడును విజయవంతం చేద్దామని లిప్రకాశం జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ శ్యామల కాశిరెడ్డిలి కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. సోమవారం వెలిగండ్ల టీడీపి కార్యాలయంలో టీడీపీ నాయకులతో సమావేశం నిర్వహించి కార్యక్రమంలో మాట్లాడుతూ 43 ఏళ్ల తెదేపా చరిత్రలో ఎన్నడూ లేని విధంగా కడపలో మహానాడును జరుగుతుందని 25 ఏళ్ల తర్వాత ఉమ్మడి కడప జిల్లాలో 10 అసెంబ్లీ స్థానాల్లో 7 తెదేపా కైవసం చేసుకోవడంతో మహానాడు వైభవంగా జరుగుతుందని తొలిరోజు పార్టీ సంస్థాగత నిర్మాణంపై, రెండో రోజు అభివృద్ధి, ప్రతిపక్షాల వైఫల్యాలపై చర్చ ఉంటుందన్నారు. మూడో రోజు సుమారు 5 లక్షల మందితో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామ న్నారు. ఇందులో రాయలసీమ వంటకాలు కూడా ఏర్పాటు చేశారన్నారు. కనిగిరి నియోజకవర్గంలో ఉన్న కార్యకర్తలు, నాయకులు, ఎన్టీఆర్ అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగన్ పర్యటనను విజయవంతం చేయండి: జడ్పిటిసి



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: రాష్ట్ర వ్యాప్తంగా పొగాకు రైతులకు సరైన గిట్టుబాటు ధర లభించకపోవడంతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఈ నెల 28వ తేదీ ప్రకాశం జిల్లా పొదిలి వేలం కేంద్రాన్ని రైతులతో కలిసి సందర్శించనున్నారని జిల్లా వైసీపీ ఉపాధ్యక్షులు జిల్లా జడ్పిటిసి సంఘం అధ్యక్షులు వెలిగండ్ల జడ్పిటిసి గుంటల తిరుపతిరెడ్డి పార్టీ శ్రేణులను కోరారు. సోమవారం మండలంలో వైసిపి కార్య కర్తల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రైతులకు భరోసా కల్పించేందుకు పొగాకు వేలం కేంద్రం వద్ద గిట్టుబాటు ధర కల్పించాలని రాష్ట్ర వ్యాప్తంగా పొగాకు రైతులు ఇబ్బందులు ఎదు ర్కొంటున్నందున వారికి సరైన ధర ఉండలని ఉద్దేశంతో జగనన్న 28వ తేదీ పొదిలి పొగాకు వేలం కేంద్రానికి వస్తున్నందున పొగాకు రైతులు వైసిపి కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, వెలిగండ్ల సర్పంచ్ లు తాత పూడి సురేష్ బాబు, శ్యామల కృష్ణారెడ్డి, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు కాకర్ల వెంకటే శ్వర్లు, పోల్లా సుబ్రమ ణ్యం, చిలకల నారాయ ణరెడ్డి, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళా ప్రాంగణంలో మెగా జాబ్ మేళా

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలం లోని ఎండ్లూరు డొంక వద్ద గల జిల్లా మహిళా ప్రాంగణములో ఈనెల 30వ తేదీన మెగా జాబు మేళా జరగనున్నట్టు జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి జె.రవితేజ యాదవ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పదికి పైగా బహుళ జాతీయ కంపెనీలు ఈ మెగా జాబు మేళాలో పాల్గొన్నట్టు ఆయన పేర్కొన్నారు. సంతనూతలపాడు నియోజకవర్గం, జిల్లాలో 18 నుండి 30 సంవత్సరాలు మధ్య గల పదవ తరగతి నుండి పీజీ వరకు చదువుకొని ఖాళీగా ఉన్న నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాల్సిందిగా ఆయన కోరారు. ఇంటర్వ్యూలో ఎంపికైన వారికి నెలకు 12 వేల రూపాయలు నుండి 20000 వేల రూపాయలు వరకు వేతనం ఇవ్వనున్నట్టు ఆయన తెలిపారు. వివరములకు ఎస్‌కె బాషా 9963005209 మొబైల్ నెంబర్‌ను సంప్రదించాలని జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి రవితేజ యాదవ్ వెల్లడించారు.

# సి.సి.ఆర్.సి కార్డుల జారీ లక్ష్యాలను పూర్తి చేయాలి: కలెక్టర్



సూర్య ప్రతినిధి బాపట్ల: సి.సి.ఆర్.సి కార్డుల జారీ లక్ష్యాలను పూర్తి చేయుటకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి తెలిపారు. సీసీఆర్ సి కార్డుల జారీ, అన్నదాత సుఖీభవ పథక అమలుపై రాష్ట్ర రాజధాని అమరావతి నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వ్యవసాయ శాఖ ప్రధాన కార్యదర్శి బుడతి రాజశేఖర్, వ్యవసాయ శాఖ కమిషనర్ ఢిల్లీ రావు, సిసిఎల్ఏ ప్రత్యేక కార్యదర్శి జయలక్ష్మి సోమవారం వీక్షణ సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో సీసీ ఆర్సీ కార్డుల జారీ జూన్ మాసంలోపు పూర్తి చేయాలన్నారు. ఈ కార్డులను నిజమైన రైతులకు ఇవ్వకుండా ఇతరులకు ఇవ్వడం జరుగుతుందన్నారు. సిసిఆర్సి కార్డులను రెన్యువల్ చేసి వారికి బ్యాంకు రుణాలు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అన్నదాత సుఖీభవ పథకంలో ల్యాండ్ రికార్డులను ఆధార్ తో అనుసంధానం చేయాలన్నారు. ఆధార్ తో లింక్ కానీ భూములను తహసిల్దార్లచే వాటిని వెంటనే అనుసంధానం చేయుటకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. బాపట్ల జిల్లాలో గత సంవత్సరం లక్ష సిసిఆర్ సి కార్డులకు గాను 92 వేల కుటుంబాలకు కార్డులు జారీ చేయడమైనదని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. వీరిలో 11370 కుటుంబాలకు 55 కోట్లు రుణం ఇవ్వడమైనదని ఈ సంవత్సరం ఇచ్చిన లక్ష్యాలను పూర్తి చేయుటకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలో మూడు లక్షల 41 వేల 974 మంది రైతులు ఉన్నారని ఆయన తెలిపారు. జిల్లాలో 80% ల్యాండ్ రికార్డులను ఆధార్తో అనుసంధానం చేయడమైనది అని మిగిలిన వాటిని పూర్తి చేయుటకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో సిసిఆర్సి కార్డుల లక్ష్యాలను పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామకృష్ణ పాల్గొన్నారు.

# చిన్నారిపై అఘాయిత్యానికి పాల్పడ్డ వ్యక్తికి శిక్ష ఖరారు



సూర్య ప్రతినిధి బాపట్ల : మహిళలు చిన్నారులపై అఘాయిత్యాలకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి హెచ్చరించారు. 2023 సంవత్సరం నవంబర్ లో బాపట్ల జిల్లా వేటపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో 9వ తరగతి చదువుతున్న బాలికపై పలుమార్లు అత్యాచారానికి పాల్పడిన నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ.10,000/- జరిమానా విధిస్తూ ప్రత్యేక ఒంగోలు ఫోక్సో కోర్టు న్యాయమూర్తి కె. శైలజ సోమవారం తీర్పు వెలువరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తుషార్ డూడి మాట్లాడుతూ బాలికలపై, మహిళల మీద నేరం జరిగితే వేగంగా దర్యాప్తు చేసి నిర్ణిత గడువులోపు సంబంధిత కోర్ట్ లలో ఛార్జ్ షీట్ దాఖలు చేసి, కోర్ట్ లో జరుగుతున్న విచారణను ఎప్పటికప్పుడు పర్యవేక్షించుకుంటూ, సాక్షులకు తగిన రీతిలో భయం లేకుండా సాక్ష్యం చెప్పే విధంగా తర్ఫీదు ఇవ్వడం వలనే కేసులలో నిందితులకు శిక్షలు పడుతున్నాయన్నారు. అందువల్లనే ఏ కేసులోను ముద్దాయి తప్పించుకొనే ఆస్కారం లేకుండా బలమైన సాక్షాలను న్యాయస్థానం ముందు ఉంచగలుగుతున్నామన్నారు. మహిళల మీద బాలికల మీద చెడు ఉద్దేశంతో ప్రవర్తించేవారిని ఉపేక్షించేది లేదని తెలిపారు. ప్రత్యేక ఒంగోలు ఫోక్సో కోర్టు న్యాయమూర్తి వెలువరించిన తీర్పు నిదర్శనమని పేర్కొన్నారు. బాధిత మైనర్ బాలికకు రాష్ట్ర ప్రభుత్వం నుండి రూ.6 లక్షలు నగదు పరిహారం చెల్లించే విధంగా న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేశారన్నారు. కేసు దర్యాప్తు వేగవంతంగా చేసి, ముద్దాయిని అరెస్ట్ చేసి, భౌతిక సాక్షాదారాలను కోర్టు వారికి సమర్పించి, ప్రత్యేక ఫోక్సో కోర్ట్ లో వేగవంతంగా ట్రయిల్ జరిగేవిధంగా పర్యవేక్షించుకుంటూ నేరం జరిగిన 18 నెలలోపే ముద్దాయికి కఠిన కారాగార శిక్ష పడేలా చర్యలు తీసుకున్న పోలీస్ అధికారులను, కోర్ట్ మానిటరింగ్ సిబ్బందిని, పీపీని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# పిజిఆర్ఎస్ అర్జీలు తక్షణమే పరిష్కరించాలి: కలెక్టర్



సూర్య ప్రతినిధి బాపట్ల: పి జి ఆర్ ఎస్ లో నమోదయ్యే అర్జీలను అధికారులు తక్షణమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. పిజిఆర్ఎస్ కార్యక్రమం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సోమవారం స్థానిక కలెక్టరేట్లో జరిగింది. మా సమస్యలు పరిష్కరించాలంటూ జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితులు వినతి పత్రాల ద్వారా కలెక్టర్ కి విన్నవించారు. 177 అర్జీలు నమోదు కాగా, తన పరిధిలో ఉన్న వాటికి ఆయన తక్షణమే పరిష్కార మార్గం చూపారు. కొన్నిటిని పరిశీలన, మరికొన్నిటిని విచారించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తన పరిధిలో లేని వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తామని చెప్పారు. అర్జీల పరిష్కారంపై ప్రజల సంతృప్తి స్థాయి పెరిగేలా అధికారులు పనిచేయాలని కలెక్టర్ చెప్పారు. పి జి ఆర్ ఎస్ పై అధికారులు నిర్లిప్తంగా ఉండరాదన్నారు. ప్రజలు సుభిక్షంగా ఉండడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. 22 ఏ క్యాటగిరీలో పెండింగ్లో ఉన్న 108 అర్జీలను తక్షణమే పరిష్కరించాలని ఆర్డీవోలకు సూచించారు. సాధారణ బదిలీల్లో అధికారులు పారదర్శకత పాటించాలన్నారు. బాపట్ల జిల్లాలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులను ఇతర జిల్లాలకు బదిలీ చేయరాదన్నారు. ఆ స్థానంలో పొరుగు జిల్లాల నుంచి అదే హోదాలో వచ్చే వారు ఉంటేనే అనుమతి కల్పించాలన్నారు. జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, ఉప కలెక్టర్ లవన్న, డిఆర్డిఏ పిడి శ్రీనివాసరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం



ఒంగోలు, మేజర్న్యూస్: నగరంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో సోమవారం వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా 24వ రోజు కార్యక్రమాలకు 46 మంది విద్యార్థినీ, విద్యార్థులు హాజరైనారు. తదుపరి టి.శ్రీనివాసరావు యోగా క్లాస్లో పిల్లల శారీరక ఆరోగ్యం కొరకు వివిధ రకాలైన ఆసనాలు వేసి చేయించారు. తదుపరి ఉప గ్రంథపాలకురాలు, గ్రంథాలయ సిబ్బంది పిల్లలతో పుస్తక పఠనం చేయించి, కథలు చెప్పటం, స్పోకెన్ ఇంగ్లీషు, క్రాఫ్ట్, లూసిడా హ్యాండ్ రైటింగ్ తదితర వాటిపై వి.వెంకయ్య, ఆర్.బిందుమణి శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఉప గ్రంథపాలకురాలు బొమ్మల కోటేశ్వరి మాట్లాడుతూ వేసవి శిక్షణా శిబిరంలో నేర్పిస్తున్న వివిధ రకాల కళలలో పిల్లలకు రిసోర్స్ పర్సన్స్ ద్వారా నేర్పించటం, పిల్లలు శ్రద్ధగా నేర్చుకోవటం ఈ శిబిరంనకు పిల్లలు ఉత్సాహంగా పాల్గొనుటకు తల్లిదండ్రుల ప్రేరణ చాలా ఉందని, ఆ క్రమంలోనే ప్రతి ఒక్క విద్యార్థి గ్రంథాలయంలో సభ్యత్వం తీసుకోని, గ్రంథాలయ సభ్యులుగా ఉండాలని తెలిపారు. ఈ శిబిరంలో గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు పాల్గొన్నారు.

## ఘనంగా 112వ ప్రథమాంధ్ర మహాసభ వార్షికోత్సవ వేడుకలు



బాపట్ల టౌన్, మేజర్న్యూస్ : తెలుగుజాతి అస్తిత్వ సాధనలో బాపట్ల అద్వితీయమైన పాత్రను పోషించింది అని చెప్పారు ఫోరం కార్యదర్శి డాక్టర్ పిసి సాయిబాబు. ప్రథమాంధ్ర మహాసభ 112 వ వార్షికోత్సవ కార్యక్రమం సోమవారం ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో స్థానిక వ్యవసాయ కళాశాల ఎదురుగా ఉన్న టౌన్ హాల్ లో ఘనంగా జరిగాయి. శతాబ్ది ఉత్సవాల స్థూపం వద్ద తెలుగు తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మా తెలుగు తల్లిగేయాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా డాక్టర్ సాయి బాబు మాట్లాడుతూ తెలుగుజాతి అస్తిత్వ సాధనలో బాపట్ల అద్వితీయమైన పాత్రను పోషించింది. తెలుగు వారికి ఒక ప్రత్యేక రాష్ట్రం కావాలనే డిమాండ్ ఇక్కడే రూపుదిద్దుకుంది.ఆంధ్రుల స్వరాష్ట్ర వాంఛకు ఇక్కడే బీజం పడింది. 1913లో బాపట్లలో జరిగిన ప్రథమాంధ్ర మహాసభ నాలుగు దశాబ్దాల ఆంధ్రోద్యమానికి నాంది పలికింది. తెలుగు వారి ఐక్యతకు అది వూతమిచ్చింది. టౌన్ హాల్ లో జరిగిన మహాసభలు భాషా ప్రయుక్త రాష్ట్ర వాదనకు శ్రీకారం చుట్టాయి. ఈ విధంగా బాపట్ల సభలు ఆంధ్ర రాష్ట్ర అవతరణకు పునాదిగా నిలిచాయి. 1926 లో ఆంధ్ర విశ్వవిద్యాలయ స్థాపనకు కూడా బాపట్లలోనే బీజం పడింది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోట వెంకటేశ్వర రెడ్డి, ఎస్ఎంజీ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బి. దుర్గా ప్రసాదరావు, న్యాయవాది జమ్రుద్ భాష, విశ్రాంత ఆచార్యులు డా కె . విజయ కుమార్,నాయకులు గురజాల శ్రీనివాసరావు, కేశవులు, పనశాల, న్యూస్ పేపర్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# పొగాకు రైతులపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి



సూర్య ప్రతినిధి బాపట్ల: నల్ల బర్లీ పొగాకు పంటను కంపెనీలు వేగంగా కొనుగోలు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. సంక్షేమ పథకాల అమలు తీరు, అభివృద్ధి కార్యక్రమాలపై సోమవారం స్థానిక పిజిఆర్ఎస్ హాలులో జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పొగాకు కొనుగోలులో సమస్యల పరిష్కారం కొరకు పర్చూరులో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పొగాకు రైతుల కొరకు టోల్ ఫ్రీ నెంబర్ అందుబాటులోకి తీసుకురావాలన్నారు. బ్లాక్ బర్లీ పొగాకు సంక్షోభంలో ఉన్నందున ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. పొగాకు కొనుగోలుపై ప్రజా ప్రతినిధుల పర్యవేక్షణ ఉంటుందని, అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. పొగాకు కొనుగోలు తర్వాత పంట నిల్వ చేయడానికి అవసరమైన గోదాములు గుర్తించి, సిద్ధంగా ఉంచాలన్నారు. మంత్రి సమక్షంలో జరిగిన ఒప్పందాల మేరకు పొగాకు కొనుగోలులు జరగాలన్నారు. అలాగే ధాన్యం సేకరణ వేగం పంజుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటివరకు 33,200 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ జరగ్గా, ఇంకా 18 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాల్సి ఉందన్నారు. యోగాంధ్ర కార్యక్రమాలలో భాగంగా ఈనెల 27వ తేదీన బాపట్లలోని భావపురి మందిరం ఎదురుగా ఉన్న ప్రధాన రహదారిపై జిల్లా స్థాయి కార్యక్రమం జరుగుతుందని కలెక్టర్ చెప్పారు. జిల్లా అధికారులు, వారి సిబ్బంది మొత్తం హాజరు కావాలన్నారు. అదే మాదిరిగా ఈనెల 31వ తేదీన సూర్యలంక సమీపంలోని అటవీ శాఖ నగర వనంలో భారీ స్థాయిలో యోగాస నాల కార్యక్రమం జరపాలన్నారు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాల ద్వారా లబ్ధిదారులకు నేరుగా నగదు పంపిణీ చేసే కార్యక్రమంపై మాట్లాడారు. అవాంతరాలు ఏర్పడకుండా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలు, ధ్రువీకరణ పత్రాలు సేకరించా లన్నారు. ఐ వి ఆర్ యస్ ఫిర్యాదులపై అధికారులు తక్షణమే విచారణ జరపాలన్నారు. 16 రకాల ప్రభుత్వ సేవల గురించి ప్రజల స్పందనపై అధికారులు దృష్టి సారించాలన్నారు. జూన్ 22వ తేదీ తర్వాత గ్రామీణ ప్రాంతాలలోని రహదారుల వెంట చెత్త కనిపించరాదన్నారు. ప్లాస్టిక్ విక్రయాలు, వినియోగంపై ప్రజలకు విస్తృతమైన అవగాహన కల్పించాలన్నారు. జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, ఉప కలెక్టర్ లవన్న, డి ఆర్ డి ఎ పి డి శ్రీనివాసరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి మహానాడు



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ అత్యంత ప్రతిష్టా త్మకంగా నిర్వహిస్తున్న మహానాడు కార్యక్రమం 27వ తేదీ నుండి కడప సమీపంలో ప్రారంభ మవుతున్నట్లు వేమూరు నియోజ కవర్గ తెలుగు దేశం పార్టీ కార్యాల య సిబ్బంది పేర్కొన్నారు.ఈ సోమవారం ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ మహానాడు కార్యక్రమం మే నెల 27(మంగళ), 28(బుధ),29(గురు) వారాలలో కడపలో జరుగుతున్న సందర్భంగామొదటి రోజు 27 వ తేదీ(మంగళవారం) 23 వేల మంది ప్రతినిధుల సమావేశంరెండో రోజు 28 వ తేదీ (బుధవారం)కూటమి ప్రభుత్వ ఏడాది విజయాలపై చర్చమూడవ రోజు 29 వ తేదీ (గురువారం) లక్షల మందితో భారీ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుం దన్నారు.కడప సమీపంలోని సీకే దిన్నె మండలం, చెర్లోపల్లి,పబ్బాపురం గ్రామాల పరిధిలో జరుగుతుందని వారు పేర్కొన్నారు. మహానాడుకు విచ్చేసే ప్రతి ఒక్కరూ పార్టీ సభ్యత్వ కార్డు ను తప్పనిసరిగా తీసుకొని రాగలరని వారు తెలిపారు.కావున వేమూరు నియోజకవర్గం నుంచి వేలాదిగా విచ్చేసి మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసినదిగా వారు కోరారు.

## సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



పామూరు, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన చెక్కులు తెలుగుదేశం పార్టీ పామూరు మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు బాధితులకు పంపిణీ చేశారు. కనిగిరి ఎమ్మెల్యే డా.ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సహకారంతో గుంటుపల్లి గ్రామానికి చెందిన ఇద్దరికి, సాదిరెడ్డిపల్లె పంచాయతీ పరిధిలో ఒకరికి, పామూరు పట్టణ పరిధిలో ఒకరికి సియం సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పువ్వాడి వెంకటేశవర్లు మాట్లాడుతూ



అనారోగ్య కారణాల కారణంగా ప్రైవేట్ ఆసుపత్రిలోను చికిత్స పొందిన బాధితులను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆర్థిక సాయం అందిస్తున్నార న్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, గుంటుపల్లి శ్రీనివాసులు, ఇర్రి కోటిరెడ్డి, మెంటా నరసింహారావు, నుసుం నాగేంద్రాచారి, కంచర్ల శ్రీనివాసులు, మండ్ల రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్నేహహస్తం భోజనం వసతి



కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి రోగులకు వారి బంధువులకు, యాచకులకు, మతిస్థిమితం లేని వారికి స్నేహ హస్తం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం భోజన వసతిని కల్పించారు. స్నేహహస్తం అధ్యక్షులు సుధీర్ బాబు మాట్లాడుతూ వారంలో రెండు రోజులు ప్రభుత్వ వైద్యశాలకు వచ్చే గర్భిణీ మహిళలకు, పేదలకు మావంతు సహకారం అందిస్తామని, పేదల ఆకలి తీర్చడం ఎంతో సంతోషంగా ఉందని ఇటువంటి సేకార్యక్ర మాలకు ఎల్లప్పుడు మా స్నేహ హస్తం అందుబాటులో ఉం టుందని తెలియజేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ ఆసు పత్రి సిబ్బంది, స్నేహ హస్తం సభ్యులు కాసిం పీరా, బేబి రాజ్, ఖాసీం, గౌస్, మోహన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# స్వయం సహాయక గ్రూపులకు రుణాలు మంజూరు: కలెక్టర్



సూర్య ప్రతినిధి బాపట్ల: పీఎం సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకం అమలులో స్వయం సహాయక గ్రూపులకు బ్యాంకు రుణాలు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి బ్యాంకర్లకు సూచించారు. సోమవారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ బ్యాంకుల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజ్లి యోజన పథకం లక్ష్యాలను పూర్తి చేయుటకు బ్యాంకులో నాలుగు మంజూరు చేయాలని తెలిపారు. దిగువ మధ్యతరగతి నివాస వినియోగదారుల ప్రయోజనం కోసం 2024 ఫిబ్రవరి 13 న భారత ప్రధాని ప్రవేశపెట్టారని తెలిపారు.రూ. 75,021 కోట్లు నిధులు కేటాయించార న్నారు. ఎస్సీ ఎస్టీ కుటుంబాలకు 2 కిలోవాట్స్ ఉచితంగా సోలార్ సిస్టం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్రతి నియోజకవర్గంలో పదివేల కుటుంబాలకు సోలార్ సిస్టం ఏర్పాటు చేయాలని నిర్దేశించారన్నారు. జిల్లాకు 60 వేల కుటుంబాలకు సోలార్ సిస్టం ఏర్పాటు చేయాల న్నారు. లక్ష్యాలను చేరుకోవడానికి స్వయం సహాయక గ్రూపు సభ్యులకు కుటుంబాలకు సోలార్ సిస్టం ఏర్పాటు చేయాల న్నారు. సోలార్ ప్లేట్ల అమర్చుటకు మొత్తం 2 లక్షల పదివేలు ఖర్చు అవుతుందని ఇందులో 78000 సబ్సిడీకిద్దాం వస్తుందని ఎందుకు లబ్ధిదారులు ముందుగా 20000 చెల్లించాలని తెలిపారు. ఆన్లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ మొదలు పెట్టడం జరిగిందన్నారు. దరఖాస్తుదారులు రూ. 20,000/- చెల్లించుకు చర్యలు తీసుకున్నామన్నారు. ఆన్లైన్లో దరఖాస్తు తిరస్కరించకుండా లోన్లు మంజూరు చేయాలని బ్యాంకర్ల కోసం సూచించారు. స్వయం సహాయక గ్రూపుల నుండి లోను రికవరీ మొత్తం చెల్లించే బాధ్యత మాదేనని బ్యాంకర్లకు భరోసా ఇచ్చారు. లోను మంజూరుకు బ్యాంకు సిబ్బందికి సూచనలు చేయాలని బ్యాంకర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పిడి కె శ్రీనివాసరావు, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ ఇ ఆంజనేయులు, ఎల్డిఎం శివకృష్ణ బ్యాంకు మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

# మహానాడుకు భారీగా తరలి రావాలి



కనిగిరి, మేజర్‌న్యూస్: తెలుగుదేశం ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత కడపలో ఈనెల 27,28,29 తేదీలలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న మహానాడుకు కనిగిరి నియోజకవర్గం నుండి ప్రజాప్రతినిధులు, నాయకులు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని నియోజకవర్గ మొబలైజేషన్ ఇంచార్జి, రాష్ట్ర ఆర్గానిక్ ప్రొడక్ట్ సర్టిఫికేషన్ అథారిటీ చైర్మన్ శావల దేవదత్ కోరారు. సోమవారం స్థానిక అమరావతి గ్రౌండ్స్ నందు మహానాడును విజయవంతం చేయడానికి జన సమీకరణ, ప్రయాణ సౌకర్యాలపై 6 మండలాల పార్టీ అధ్యక్షులు, ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఏయే మండలాల నుండి ఎన్ని వాహనాలు పెడుతున్నారు. జనసమీకరణ గురుంచి నాయకులతో మాట్లాడి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహానాడు తెలుగుదేశం పార్టీ కుటుంబసభ్యులకు మహా పండుగ అని అన్నారు. గ్రామాల్లో బస్సులు, కార్లు ఉదయం 7 గంటలకు బయలు దేరి 10 గంటల కల్లా కడపకు చేరుకోవాలని సూచించారు. మహానాడుకు వచ్చే నాయకులు, కార్యకర్తలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా భోజన వసతి ,పార్కింగ్ అన్నివసతులు ప్రణాళికాబద్దంగా ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు నంబుల వెంకటేశ్వర్లు, బొమ్మనబోయిన వెంగయ్య, సానికొమ్ము తిరుపతిరెడ్డి, పువ్వాడి వెంకటేశ్వర్లు, ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, వేమూరి రామయ్య, పట్టణ టీడీపి అధ్యక్షులు తమ్మనేని శ్రీనివాసులు రెడ్డి, యువత అధ్యక్షులు షేక్ ఫిరోజ్, రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి రాచమళ్ళ శ్రీనివాసులురెడ్డి, నాయకులు జంషీర్, ఎన్‌సి మాలకొండయ్య, ఏ.ప్రభాకర్, దాసరి మల్లిఖార్జున, గుంటుపల్లి శ్రీనివాసులు, బుల్లా బాలబాబు తదితరులు ఉన్నారు.



## తెదేపా పసుపు పండుగకు ఎమ్మెల్యే విరాళం

సూర్యా ప్రతినిధి బాపట్ల: కడప లో జరుగుతున్న తెలుగుదేశం పార్టీ పసుపు పండుగ మహానాడు 2025 కి బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ 10 లక్షలు రూపాయల విరాళం చెక్కు రూపంలో రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ కి అందచేశారు. ఈ సందర్బంగా నరేంద్ర వర్మ మాట్లాడుతూ అధికారం లోకి వచ్చిన తర్వాత జరిగే మొట్ట మొదటి మహానాడు ని తెలుగుదేశం పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఏర్పాట్లు చేస్తుందని అన్నారు. రాష్ట్ర నలుమూలల నుండి కడప కు వచ్చే వారికి బస,భోజన ఏర్పాటు లో ?ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్టు ఒక ప్రకటనలో తెలిపారు.

## కలెక్టర్‌కు అర్జీ ఇచ్చిన ఎం డి యు వాహనదారులు



సూర్య ప్రతినిధి బాపట్ల: ఎం డి యు రేషన్ వాహనాలు కొనసాగించి వాహనదారులు అసిస్టెంట్లకు ఉపాధి కల్పించాలని సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం బాపట్ల లోని అంబేద్కర్ విగ్రహం దగ్గర నుండి కలెక్టరేట్ వరకు ఎండియు వాహనాలతో ర్యాలీ జరిగింది .అనంతరం కలెక్టరేట్ వద్ద ధర్నాను ఉద్దేశించి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ మజుందార్ మాట్లాడుతూ ఎండీయూ వాహనాల ద్వారా పేద ప్రజలకు ప్రతినెల నిత్యవసర వస్తువులు అందిస్తున్నారని దాంట్లో పనిచేస్తున్న సిబ్బందికి ఎటువంటి సమాచారం లేకుండా జూన్ ఒకటో తేదీ నుండి వాహనాలను ఆపు వేస్తున్నట్లుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడానికి తీవ్రంగా ఖండించారు. ఈ వాహనాల ద్వారా 18520 కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, ఉపాధి దొరుకుతుంది అని ఇంటర్మీడియట్ డిగ్రీలు చదువుకున్న అనేకమంది యువకులు దీనిలో ఉపాధి లభించిందని ,నేడు రాష్ట్ర ప్రభుత్వం అనాలోచిత నిర్ణయంతో వీటి రద్దు చేయడం సరైన చర్య కాదని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి పేద ప్రజలకు ఉపయోగకరంగా ఉండే ఈ విధానాన్ని కొనసాగించాలని, లోపాలు ఉంటే సరిచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు బాపట్ల పట్టణ నాయకులు కే శరత్ ఎండియు వాహనాల జిల్లా నాయకులు ధార దేవ సహాయం, గోపి, పేర్ని రమేష్ ,మేకల రాజేష్, రాఘవ తదితరులు పాల్గొన్నారు గ్రీవెన్స్ లో కలిసి వాహనాలు కొనసాగించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని తెలపమని కోరుతూ కలెక్టర్ కు అందజేశారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించి రాష్ట్ర ప్రభుత్వానికి తెలియచేస్తామని తెలిపారు అన్నారు.

## పిజిఆర్ఎస్ నిర్వహించిన డిఎస్పీ



సూర్య ప్రతినిధి బాపట్ల: జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం తో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు మే 26న సోమవారం చీరాల డిఎస్పీ ఎమ్.డి. మోయిన్ నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీ దారుల వ్రాతపూర్వక అర్జీలను డిఎస్పీ మోయిన్ స్వీకరించారు. వారితో ముఖాముఖీ మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలను చట్టపరిధిలో పరిష్కరిస్తామని అర్జీదారులకు భరోసా కల్పించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చిన ఫిర్యాదులను చట్టపరిధిలో విచారించి పరిష్కరించాలని సంబంధిత పోలీస్ అధికారులకు సూచించారు. కుటుంబ కలహాలు, భూ వివాదాలు, ఆర్థిక లావాదేవీల మోసాలు ఇతర పలు సమస్యల పై 59 అర్జీలు స్వీకరించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో పిజిఆర్ఎస్ సెల్ ఎస్ఐ శ్రీనివాసరావు ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ బాలల పురస్కారాలకు దరఖాస్తులు ఆహ్వానం

సూర్య ప్రతినిధి బాపట్ల: ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన 5 నుంచి 18 ఏళ్ల లోపు వయస్సు కలిగిన బాలల నుంచి జాతీయ బాలల పురస్కారాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. సామాజిక సేవ, సాంకేతిక పరిజ్ఞానం, పర్యావరణం, విద్య, ధైర్య సాహసాలు, క్రీడలు, కళలు సాహిత్యం, సంస్కృతం, సంగీతం, నృత్యం, పెయింటింగ్, నూతన ఆవిష్కరణలు, నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలు వంటి అంశాల్లో రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచిన బాలలు జులై 31 వ తేదీ లోపు https://awards.gov.in వెబ్ సైట్ ద్వారా ఆన్ లైన్లో దరఖాస్తూ చేసుకోవాలని పేర్కొన్నారు. కేంద్ర కమిటీ ద్వారా ఎంపికైన బాలలకు రాష్ట్రపతి చేతుల మీదుగా ఆగస్టు -2025లో బహుమతితో పాటు జ్ఞాపిక, ప్రశంసా పత్రం అందజేస్తారని జె. వెంకట మురళి తెలిపారు.



# ప్రజలను తిప్పించుకోవొద్దు

**'మీకోసం' అర్జీలను సకాలంలో పరిష్కరించాలి**

**జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అధికారులకు హెచ్చరిక**

ఒంగోలు, మేజర్‌న్యూస్: సమస్యలను పరిష్కరించకుండా ప్రజలను తరచూ ఆఫీసుల చుట్టూ తిప్పుకుంటే ఊరుకోబోనని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా అధికారులను హెచ్చరించారు. 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'లో వచ్చే ఆర్జీలపై సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించి సత్వరమే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్ హాలులో నిర్వహించిన 'మీ కోసం' కార్యక్రమంలో జాయింట్ కలెక్టరు ఆర్. గోపాలకృష్ణతో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. వీటిని ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ సత్వరం పరిష్కరించేలా ప్రత్యేకశ్రద్ధ చూపాలని ఆమె ఆదేశించారు. మీ కోసం కార్యక్రమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్న నేపథ్యంలో అర్జీదారుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. ప్రతి ఒక్క అర్జీ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి, వాటికి అర్థవంతమైన సమాధానం ఇస్తూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఆర్జీలను నిర్దేశించిన గడువులోపు పరిష్కరించాలని, ఎట్టి పరిస్థితిల్లోనూ అర్జీలు పెండింగ్ ఉండరాదని అధికారులకు స్పష్టం చేశారు. అధికారులు ప్రతి రోజు లాగిన్ అయి ఆన్ లైన్‌లో వచ్చిన వినతులను చూడాలని, రీ ఓపెన్ కేసులు రాకుండా చూడాలని ఆయన ఆదేశించారు. కార్యక్రమంలో డిఆర్వో బి. చిన ఓబులేసు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు శ్రీధర్, వరకుమార్, జాన్సన్, విజయ జ్యోతి, డిప్యూటీ కలెక్టరు పార్థసారధి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# పొగాకు రైతులు అధైర్యపడవద్దు


**వేలం ప్రక్రియను దగ్గరుండి పర్యవేక్షించిన ఎమ్మెల్యే కందుల**



పొదిలి, మేజర్‌న్యూస్: పొగాకు రైతులు ఎవరు అధైర్య పడాల్సిన పనిలేదని మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి భరోసా ఇచ్చారు. సోమవారం స్థానిక పొగాకు బోర్డులో వేలం ప్రక్రియను ఆయన దగ్గరుండి పర్యవేక్షించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు శనివారం బోర్డు అధికారులతో జరిపిన చర్చల్లో భాగంగా సోమవారం 11 కంపెనీలకు చెందిన వ్యాపారులు పాల్గొన్నారన్నారు. రైతులు బోర్డుకు తీసుకువచ్చిన 90 శాతం పొగాకును వ్యాపారులు కొనుగోలు చేశారన్నారు. మిగిలిన 10 శాతం పొగాకును కూడా కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని వ్యాపారులు సూచించినట్లు చెప్పారు. అందుకు వ్యాపారులు కూడా సానుకూలంగా స్పందించినట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ పొదిలి వేలంకద్రంపై ప్రత్యేక దృష్టి సారించి ఎప్పటికప్పుడు కొనుగోలు పరిస్థితి అడిగి తెలుసుకుంటున్నారని చెప్పారు. ప్రభుత్వం పొగాకు రైతులకు అండగా నిలబడి న్యాయం జరిగేలా చూస్తుందన్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి ఆవులూరి ఎలమంద, రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షులు కామసాని రామిరెడ్డి, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరికుంట్ల అనిల్, జిల్లా కార్యదర్శి ఎర్రం రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మొహమ్మద్, ఏఎంసీ చైర్మన్ సయ్యద్ ఇమాంస, రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ నెంబర్ డాక్టర్ స్వర్ణ గీత, మాజీ జెడ్పిటిసి కాటూరి పెదబాబు, మాజీ సర్పంచ్ కాటూరి చినబాబు,మండల అధ్యక్షులు మీగడ ఓబులరెడ్డి, పట్టణ అధ్యక్షులు ముల్లా ఖుద్దూస్, శివాలయం చైర్మన్ ఒగ్గు వెంకటరామయ్య, మాజీ శివాలయం చైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శి కాటూరి శ్రీను, చిన్నారి కట్ల సొసైటీ అధ్యక్షులు సాని కొమ్ము వెంకటేశ్వర రెడ్డి, గొట్లగట్టు సర్పంచ్ పెరికే సుఖదేవ్, కొనకనమిట్ల మండల కన్వీనర్ మోరబోయిన బాబురావు, మాజీ వార్డు సభ్యులు రోళ్ళ శ్రీను, మాదాల వారి పాలెం సొసైటీ డైరెక్టర్ బత్తిన ఓబయ్య, ముల్లా బుచ్చిబాబు, టిడిపి నాయకులు తానికొండ వెంకటరావు, మద్దిరాల నరసారెడ్డి పాల్గొన్నారు.

# వైసిపిలోకి బిజేపి నేతలు అశోక్, అభిలాష్ యాదవ్

**వైవి సుబ్బారెడ్డి సమక్షంలో పార్టీ తీర్థం**



ఒంగోలు, మేజర్‌న్యూస్ : భారతీయ జనతా పార్టీ నాయకులు వైవీ గౌతమ్ అశోక్, అభిలాష్ యాదవ్‌లు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఒంగోలులో జరిగిన వైసీపీ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో రాజ్యసభ సభ్యులు వైవీ సుబ్బారెడ్డి, జెడ్పీ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, రీజనల్ కో ఆర్డినేటర్ మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు, దర్శి శాసనసభ్యులు ప్రకాశం జిల్లా వైఎస్ఆర్ పార్టీ అధ్యక్షుడు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, ఒంగోలు అసెంబ్లీ సమన్వకర్త చుండూరి రవి, టౌన్ ప్రెసిడెంట్ కఠారి శంకర్ సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీ కండువా కప్పి సాదర స్వాగతం పలికారు. 2029 అధికారమే లక్ష్యంగా పని చేయాలని ఇరువురికి సూచించారు. జిల్లాలో పార్టీ బలోపేతం కోసం తమ వంతు కృషి చేస్తామని వై గౌతమ్ అశోక్, అభిలాష సోదరులు తెలియజేశారు.

# నీటి సమస్య పరిష్కారానికి కృషి

**– మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్**



కనిగిరి, మేజర్‌న్యూస్: మున్సిపాలిటీ పరిధిలో మౌళిక వసతులైన నీరు, విద్యుత్, పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ తెలిపారు. పట్టణంలోని పాత సాయి బాబా గుడి ప్రాంతంలో ప్రజలు ఫిర్యాదు మేరకు సోమవారం కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ పర్యటించారు. గత రెండు నెలలు నుండి డీప్ బోరు పనిచేయకపోవడంతో నీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు మున్సిపల్ చైర్మన్ దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే మున్సిపల్ అధికారులును పిలిపించి డీప్ బోర్‌కు మరమ్మతులు చేపట్టి రెండు రోజుల్లో ప్రజలకు నీటిని అందించాలని సిబ్బందిని ఆదేశించారు. మున్సిపాలిటీ పరిధిలో ఎక్కడ కూడా నీటి సమస్య తలెత్తకుండా చూడాలని సూచించారు. అలాగే విధ్యుత్ పారిశుద్యం సమస్య రాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజలు సమస్యలకు పరిష్కరించే దిశగా పని చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ షరీఫుద్దీన్, వార్డు ఇమ్యూనిటీ లావణ్య, లైన్ మాన్ వలి, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మోక్షగుండంలో బీసీ కాలనీలో సిమెంట్ రోడ్డు నిర్మించాలి



బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: మండలంలోని మోక్షగుండం బీసీ కాలనీలో సిమెంట్ రోడ్డు నిర్మాణం పూర్తి చేసి, మురుగు కాలువలు నిర్మించాలని భారత కమ్యూనిస్టు పార్టీ గ్రామ శాఖ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. మండలంలోని బేస్తవారిపేట, మోక్షగుండం గ్రామాల్లో సోమవారం సీపీఐ శాఖా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు డాకాల పుల్లయ్య మాట్లాడుతూ గ్రామంలో బీసీ కాలనీ ఏర్పడి 36 సంవత్సరాలైనప్పటికీ నేటికీ అభివృద్ధికి నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి డిసెంబర్ 26 నాటికి వంద సంవత్సరాలు పూర్తి అవుతుందని, జమీందారీ, భూస్వామ్య విధానాలకు వ్యతిరేకంగా దున్నే వానికి భూమి కావాలని వీరోచిత పోరాటాలు చేసి విజయం సాధించిందని ఆ పార్టీ గిద్దలూరు నియోజకవర్గ కార్యదర్శి కేవీ రమణ అన్నారు. అంతకుముందు సీపీఐ జండాను ఆవిష్కరించి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా శాఖ నూతన కార్యదర్శిగా ఎంవీ కొండయ్యను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి ఊరు మార్పు జోసెఫ్, ఏఐటీయూసీ నాయకులు యోగయ్య, తాళ్ల రంగారెడ్డి పాల్గొన్నారు.

# మహానాడు ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే బి.ఎన్.విజయ్‌కుమార్



నాగులుప్పలపాడు,మేజర్‌న్యూస్: తెలుగుదేశంపార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే మహానాడు కార్యక్రమం ఈనెల 27, 28, 29 తేదీల్లో అత్యంత ఘనంగా కడపలో నిర్వహిస్తున్నారు. మహానాడు కార్యక్రమంలో భాగంగా సోమవారం మహానాడు ప్రాంగణంలో స్టేజి, భోజనాలు, వంటల ఏర్పాటులను సంతనూతలపాడు నియోజకవర్గశాసనసభ్యులు బి.ఎన్.విజయ్ కుమార్, కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరావు నాయకులు పరిశీలించారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని పివిఆర్ స్నేహ 1983 10వ తరగతి బ్యాచ్ తమకు 42 సంవత్సరాల క్రితం చదువు నేర్పిన గురువులకు ఒంగోలు కర్నూలు రోడ్‌లోని ఏ గ్రాండ్ ఫంక్షన్ హాల్ నందు చాలా ఘనంగా తమ గురువులకు చిరు సత్కారం చేశారు. ముందుగా ప్రధానోపాధ్యాయులు కొప్పోలు హనుమంతరావుకి, తదుపరి ఉపాధ్యాయులు కెకెఆర్‌కి, శాస్త్రికి, రామ్మోహన్ రావుకి, కెవిఎస్‌కి, రామచంద్రరావుకి, డ్రిల్ మాస్టర్ విజయలక్ష్మికి పూర్వ విద్యార్థుల పూర్వవిద్యార్థుల సంఘం ఘనంగా సత్కరించడం జరిగింది. పివిఆర్ స్నేహ ప్రెసిడెంట్ దుగ్గిశెట్టి ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ చదువుతోపాటు క్రమశిక్షణగా మెసులుకోవడం ఇతరు లకు సహాయం చేసే గుణాన్ని నేర్పించడం అవసరమైనప్పుడు సలహా లను ఇస్తూ మేము ఈ హెూదాలో మా కుటుంబాలతో సుఖసంతో షాలతో ఉండటానికి మా గురువులు ఎంతో సహాయపడ్డారన్నారు. సెక్రటరీ ఎస్ఎస్ అరుణ, గౌరవాధ్యక్షులు అయినాబత్తిన ఘనశ్యామ్ దగ్గరుండి పర్యవేక్షిస్తూ 10వ తరగతి చదివి 42 సంవత్సరాల అయినప్పటికీ మా మదిలో చిరస్మరణీయంగా ఉండే విధంగా మా గురువులు మమ్మల్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దినందుకు మేము ఈ చిరు సత్కారాన్ని అందరి



సహకారంతో చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి విదేశాల నుంచి కూడా విచ్చేసిన వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వ్యాఖ్యాతిగా శ్రీగంజాం రంగనాథ్ వ్యవహరించారు. కార్యక్రమానికి పూర్వ విద్యార్థులు 100 కుటుం బాలతో హాజరవ్వడం వారందరూ గురువులకు పాదాభివందనం చేయడం జరిగినది. కార్యక్రమానంతరం విందు, సాంస్కృతి కార్యక్రమాలు వచ్చిన వారందరూ ప్రశంసించే విధంగా ఆద్యంతం ఆహ్లాదకరంగా జరిగినదని ట్రెజరర్ తెలిపారు. కార్యక్రమానికి సహకరించిన మీడియా మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

# జూన్ 2న మండల కేంద్రాల వద్ద ధర్నా: జల్లి విల్సన్

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు అధికారం చేపట్టిన తరువాత ఇచ్చిన హామీ మేరకు పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు నివాసయోగ్యమైన నివేశన స్థలాలు ఇవ్వాలని కోరుతూ జూన్ 2వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా అన్నీ మండల కేంద్రాల్లో జరిగే ధర్నాలు విజయవంతం చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్ పిలునిచ్చారు. సీపీఐ బాపట్ల జిల్లా కార్యాలయంలో సోమవారం సీపీఐ జిల్లా కౌన్సిల్ సమావేశం షేక్ కాలేషా, ఖాదర్‌బాషా అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జల్లి విల్సన్ మాట్లాడుతూ చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి ఏడాది కాలం గడుస్తున్న నేటికి ఇళ్ల స్థలాలపై స్పష్టత లేదన్నారు. వెంటనే ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షలు మంజూరు చేయాలన్నారు. అదేవిధంగా గతంలో గ్రామీణ ప్రాంతాలలో సచివాలయంలో ఇచ్చిన అర్జీలపై ప్రశ్నించాలన్నారు. సీపీఐ పార్టీ 100 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా




ప్రతి శాఖ ఆద్వర్యంలో పర్యావరణం పరిరక్షించుట కొరకు గ్రామీణ ప్రాంతాలలో గ్రామ శాఖల వారు మొక్కలు నాటాలన్నారు. పర్యావరణాన్ని రక్షించడం ప్రతి పార్టీ సభ్యులు బాధ్యతగా తీసుకోవాలని కోరారు. జుల్కె 9వ తేదీన జరిగే దేశవాప్త సార్వత్రిక సమ్మెకు మద్దతుగా పార్టీ సభ్యులందరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు. 11 ఏళ్లుగా దేశాన్ని పాలిస్తున్న మోదీ ప్రభుత్వం ప్రజలకిచ్చిన ఒక్క హామీ నెరవేర్చలేదన్నారు. దేశ ప్రజలకు ఇచ్చిన వాగ్ధానాలు అమలు చేయకుండా పక్కదారి పట్టించే విధంగా ఆపరేషన్ సిందూర్‌తో కాలక్షేపం చేశారన్నారు. దేశ ప్రజలకు మోదీ సర్కార్ ప్రజలకు నష్టం చేకూర్చే చర్యలు చేస్తున్నారన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని తూట్లు పోడుస్తూ గ్రామీణ కూలీలకు పేదలకు పనులు లేకుండా నిధులు దారిమళ్లిస్తున్నారన్నారు. మోదీ సర్కార్ ఇచ్చిన హామీల్లో ఒక్క హామీ కూడా నేరవేర్చలేదని ప్రజల సమస్యలకు పరిష్కారం చూపలేదని విమర్శించారు. రైతు, నిరుద్యోగం, పేదరికం సమస్యలపై కనీసం మాట్లాడలేదని నల్లధనాన్ని కట్టడి చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ, జిల్లా కౌన్సిల్ సభ్యులు బత్తుల శామ్యూల్, ఏటగిరి శ్రీనివాసరావు, చిరమల ప్రకాష్, నంబూరి సత్యం, సైకం రాజశేఖర్, రత్నకుమారి, ముస్తాఫా మాస్టర్, మేడా వెంటకరావు, అద్దంకి నాగేశ్వరరావు, మల్లెల ఏసోబు, మేకల వెంకయమ్మ, దొంతిబోయిన వెంకటేశ్వరరెడ్డి, కాగిత ప్రశాంత్‌రాజు, మేకల రమణయ్య, మేకల బిజిలిబాబు, దుండి కనకారెడ్డి, రాజా రెడ్డి, శ్రీనివాస రెడ్డి, ముస్తఫా, ముత్తిరెడ్డి నాగేశ్వరరావు,మేకల రమణయ్య, పోట్లూరి అంకమ్మరావు తదితరులు పాల్గొన్నారు.

## విశేషాలంకరణలో శ్రీకామాక్షి చంద్రమౌళీశ్వరస్వామి



సి.ఎస్.పురం, మేజర్ న్యూస్: మండల కేంద్రమైన సి.ఎస్.పురంలోని అతిపురాతన చరిత్ర కలిగిన శ్రీకామాక్షి సమేత చంద్రమౌళీశ్వరస్వామి దేవ స్థానంలో సోమవారం స్వామివారిని అమ్మవారిని విశేష అలంకరణలు చేసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం అర్చకులు శ్రీకృష్ణశర్మ స్వామివారికి పంచామృత అభిషేకం పూజలు చేసి అనంతరం పట్టువస్త్రాలు పూలమాలలతో అలంకరణ చేసి అనంతరం శ్రీకామాక్షి అమ్మవారికి కుంకుమార్చన విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైశాఖమాసం సోమవారం కావడంతో భక్తులు అధికసంఖ్యలో పాల్గొని శ్రీకామాక్షి సమేత చంద్రమౌళీశ్వరస్వామిని దర్శించుకుని పూజలుచేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొన్నారు.

## ప్రయాణికుల భద్రతే ఆర్టీసీ లక్ష్యం

**- డిపో మేనేజర్ మహ్మద్ సయనా బేగం**



కనిగిరి, మేజర్‌న్యూస్: ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే ప్రయాణికులందరికీ సురక్షితమైన మరియు సౌకర్యవంతమైన ప్రయాణం కల్పించడమే ఆర్టీసీ లక్ష్యమని డిపో మేనేజర్ మహమ్మద్ సయనా బేగం అన్నారు. సోమవారం ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ఆమె కనిగిరి పామూరు రూట్‌లో బస్సుల తనిఖీ నిర్వహించారు. బస్సులు, సిబ్బంది పనితీరును తనిఖీ చేసి, ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు. బస్సులో ప్రయాణించే సమయంలో ఏదైనా సమస్య వస్తే ఆర్టీసీ సిబ్బందికి తెలియజేయవచ్చుని సిబ్బంది వెంటనే సహాయం అందిస్తారని ప్రయాణికులకు తెలిపారు. ఈ సందర్భంగా వంగపాడు అడ్డ రోడ్డు సెంటర్‌లో ఓవర్ లోడ్‌తో వస్తున్న ఆటోలను తనిఖీ చేసి వాటిలో ప్రయాణం చేస్తున్న ప్రయాణికులకు భద్రత గురించి తెలియపరచి వారిని బస్సులో వెళ్లే విధంగా చేశారు. ఈ తనిఖీలు బస్సు మార్గాల్లో భద్రతను మెరుగుపరచడానికి, బస్సు ప్రయాణాలను మరింత సురక్షితంగా చేయడానికి సహాయపడతాయని ఆమె అన్నారు.

## దుప్పట్లు పంపిణీ



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం ఎట్రావారిపాలెం గ్రామానికి చెందిన ఆలపాటి రమణారావు భార్య రాజేశ్వరిదేవి ప్రధమ వర్ధంతిని పురస్కరించుకుని 200 మంది పేదలకు దుప్పట్లును పంపిణీ చేసి,400 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలపాటి రమణారావు,గురువాణి పిరమిడ్ ధ్యాన కేంద్రం వ్యవస్థాపకులు కూనం చంద్రశేఖర్, గోపు వెంకట సుబ్రహ్మణ్యం, విష్ణుమూర్తి, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## పోలేరమ్మ విగ్రహప్రతిష్ఠ ఆహ్వానపత్రిక అందజేత



సి.ఎస్.పురం, మేజర్ న్యూస్: మండలం లోని గుంతచెన్నం పల్లె గ్రామంలో ఈనెల 28వ తేది నుండి జరుగు పోలేరమ్మ, నవగ్రహ, పోతురాజు విగ్రహాల ప్రతిష్ఠ మహెూత్సవానికి రావాలని మండలంలోని శీలంవారిపల్లె గ్రామంలో కదిరి బాబురావు విద్యాసంస్థల సెక్రటరీ, కరస్పాండెంట్ కదిరి పార్ధసారధిని కలిసిన దేవస్థానం కమిటీ ప్రతినిధులు కలిసి ఆహ్వానపత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్ధసారథిని కలిసినవారిలో మాజీ సర్పంచ్ కొత్త తిరపతయ్య, డీలర్ కోటగిరి శ్రీనివాసులు, కొత్తబాబు, జమకాల మాధవ ఉన్నారు.

## 'మహానాడు'ను విజయవంతం చేయాలి

**టీడీపీ మైనార్టీనేత షేక్ బడే నాయబ్ రసూల్**



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: తెలుగుదేశం కుటుంబ సభ్యులు పండుగలా ప్రతిష్టాత్మకంగా కడపలో నిర్వహించే మహానాడును మండలంలోని ప్రజాప్రతినిధులు నాయకులు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోవిలంపాడు పంచాయతీ ప్రముఖులు, మండల టిడిపి సీనియర్ నాయకులు, మైనారిటీ నేత షేక్ బడే నాయబ్ రసూల్ (చంద్రాపూర్, మహారాష్ట్ర) టిడిపి శ్రేణులను కోరారు. ఈ సందర్భంగా నాయబ్ రసూల్ మాట్లాడుతూ తెలుగుదేశం ఆవిర్భావం నుండి ప్రతిసంవత్సరం టిడిపి వ్యవస్థాపకులు, తెలుగు ప్రజల అభిమాన నాయకుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత మొదట సారి కడపలో ఈనెల 27, 28, 29 తేదీలు మంగళ, బుధ, గురువారం నిర్వహించే మహా నాడు కార్యక్రమానికి కనిగిరి నియోజకవర్గ అభి వృద్ధి ప్రధాత, శాసనస భ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసి ంహారెడ్డి నాయక త్వంలో మండల టిడిపి అధ్యక్షు డు డాక్టర్ బొమ్మనబో యిన వెంగయ్య, ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాల నుండి టిడిపి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మండల మైనారిటీ నాయకులు అధికసంఖ్యలో పాల్గొని మహానాడు మహాసభలను అదేవిధంగా చివరిరోజు గురువారం జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని షేక్ బడే నాయబ్ రసూల్ ప్రకటనలో టిడిపి కుటుంబ సభ్యులను కోరారు.

## జాతీయ సమైక్యత సదస్సులో పాల్గొనండి: సిపిఎం



ఒంగోలు, మేజర్‌న్యూస్: జాతీయ సమైక్యతను కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్‌కె మాబు సూచించారు. సోమవారం సుందరయ్య భవనంలో జరిగిన పార్టీ నగర కమిటీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. నగరకార్యదర్శి వర్గ సభ్యులు జి.రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మాబు మాట్లాడుతూ గత నెల 22న జరిగిన పెహల్గం ఘటనను ప్రధాని మోడీ మత రాజకీయం చేస్తున్న వైనం జాతీయ సమైక్యతకు భంగం వాటిల్లేదిగా ఉందన్నారు. ఉగ్రవాదుల అణచి వేత పేరున సాగిన పాకిస్తాన్ యుద్ధం అంశం లో, కాల్పుల విరమణ విషయంలో ఆపరేషన్ సింధూర్ అంశం లో ట్రంప్ జోక్యం విమర్శల కుతావిస్తుందన్నారు. ఉగ్రవాద చర్యలను మతాలకు అపాదించడం హేయమైన చర్యగా పేర్కొన్నారు. యుద్ధం వద్దు, శాంతి సామర స్యంతో పరిష్కారం చేసుకువాలని సూచించిన కమ్యూనిస్టులను శత్రువులుగా పరిగనిస్తున్నారని ఆరోపించారు. మోడీ ప్రభుత్వం ట్రంప్‌నే విశ్వ గురువుగా భావించి సలాం కొడుతున్నారు. ఆపరేషన్ సింధూర్ జయప్రదం అయిందని ప్రకటించాక కూడా కాల్పులు ఎందుకు జరి గాయి ఉన్నట్లుండి ఎందుకు విరమించారన్న ప్రశ్నకు సంతృప్తికరమైన సమాధానం ఇవ్వడం లో భారత ప్రభుత్వం విఫలం అయిందన్నారు. ఈ సమావేశంలో నగర కార్యదర్శి సభ్యులు తంబి శ్రీనివాసులు ,నగర కమిటీ సభ్యులు బివి రావు, కే శ్రీనివాసులు తరులు పాల్గొన్నారు.



## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

కర్లపాలెం, మేజర్‌న్యూస్: ప్రతి ఒక్కరు తాను పరిశుభ్రంగా ఉండడంతో పాటు పరిసరాలు శుభ్రంగా ఉండే విధంగా చూడాలని టీడీపీ నాయకులు, యూనిట్ ఇంచార్జి మాడా శ్రీనివాసరావు అన్నారు.కర్లపాలెం మండలం నల్లమోతువారిపాలెం గ్రామంలో స్వచ్ఛంద్రా-స్వచ్ఛత దివాస్ కార్యక్రమం నిర్వహించారు. మహాత్మాగాంధీ స్ఫూర్తితో ప్రధానమంత్రి నరేంద్రమోదీ, ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ కలను గ్రామస్తుల సహకారంతో సాకారం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సూపర్టెండెంట్ రజని,జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరావు, కార్యదర్శి శ్రీనివాసరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పేద కుటుంబానికి బియ్యం పంపిణీ




కర్లపాలెం, మేజర్‌న్యూస్: శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం సేవా కార్యక్రమంలో భాగంగా ఒక కుటుంబంకు ఫౌండేషన్ అధ్యక్షుడు శివాజీ రాజు 10 కేజీల బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా శివాజీ రాజు మాట్లాడుతూ మా వంతు సహాయంగా బియ్యము నిత్యవసర సరుకులు దుప్పట్లు అనారోగ్యంగా ఉన్నవారికి హార్దిక చేయూత అందించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో మంతెన సతీష్ కుమార్, నరేష్, సుబ్రమణ్యం, పెనుమెత్స భార్గవ్ పాల్గొన్నారు.

## టిడిపి మహాసభలకు తరలి వెళ్లనున్న నాయకులకు స్వాగతం పలికిన అవులూరి



పొదిలి, మేజర్‌న్యూస్: కడపలో జరిగే మహానాడు సభకు వెళుతూ మార్గమధ్యలో టిడిపి రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి ఆవులు ఎలమంద నివాసంలో పాడేరు మాజీ గిడ్డి ఈశ్వర్ రెడ్డి కొద్దిసేపు ఆగారు. ఈ సందర్భంగా పాడేరు మాజీ ఎమ్మెల్యే ఈశ్వరి ను టిడిపి రాష్ట్ర రైతు కార్యదర్శి అవును ఎలమంద, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు భక్తుల వెంకటేశ్ యాదవ్, డిఎన్‌ఎస్‌ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్, టివి నాయకులు తానికొండ వెంకట్రావులు స్వాగతం పలికారు.

# అంబేద్కర్ ఊరేగింపును అడ్డుకున్న అగ్రకుల నిందితులను అరెస్టు చేయాలి

## దళిత సంఘాల నిరసన ర్యాలీ, 'మీకోసం'లో కలెక్టర్‌కు వినతి

ఒంగోలు, మేజర్‌న్యూస్ : అంబేద్కర్, బుద్ధుడు ఊరేగింపును అడ్డుకున్న అగ్రకుల నిందితులను అరెస్టు చేయాలని అగ్రకులాలకు కొమ్ము కాసిన జరుగుమల్లి ఎస్సై మహేంద్రను సస్పెండ్ చేయాలని కెవిపిఎస్, మాల సంఘాల జేఏసీ తదితరుల ఆధ్వర్యంలో ఒంగోలులో సోమవారం నిరసన ప్రదర్శన జరిగింది. అక్టోబర్ నెలలో బుద్ధుని జయంతి రోజు జరుగుమల్లి మండలం కే బిట్రగుంట గ్రామంలో గ్రామ ఎస్సీ యువకులు బుద్ధుని చిత్రపటంతో ఊరేగింపు జరుగుతుండగా ఆ గ్రామానికి చెందిన అగ్రకులస్తులు కొందరు బుద్ధుని జయంతి ఊరేగింపును అడ్డుకున్నారు. గ్రామ ఎస్సై యువకులను దూషించి దౌర్జన్యం చేసి బెదిరించారు. అప్పుడు జరుగు మల్లీ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన ఎస్సీ యువకుల ఫిర్యాదును జరుగుమల్లి ఎస్సై నమోదు చేయలేదన్నారు. తరువాత అంబేద్కర్ జయంతి రోజు అంబేద్కర్



చిత్రపటంతో ఊరేగింపు చేస్తున్న ఎస్సీ యువ కులను కులం పేరుతో దూషించి అంబేద్కర్ గాడి బొమ్మ మా ఊర్లోకి రావడానికి వీల్లేదు మేమేమన్నా వినాయకుడి విగ్రహ ఊరేగింపును మీ పల్లెలోకి తెస్తున్నామా అంటూ రంకెలేశారు. నేరపూరిత కుట్రతో ప్రధానమైన కమ్మ, రెడ్డి, కాపు, యాదవ తదితర కులాలకు చెందిన వారు సమావేశమై అంబేద్కర్ జయంతి ఊరేగింపుని అగ్రకుల అహంభావంతో అడ్డుకున్నారు. ఊరేగింపును అడ్డుకున్న వారిపై వారికి సహరిస్తున్న పోలీసులపై చట్టపరమైన చర్యలు తీసుకో వాలని కలెక్టర్‌ను కోరారు. స్పందించిన కలెక్టర్ ఈ ఘటనపై జిల్లా ఎస్పీకి వెంటనే జరిగిన సంఘటనపై లెటర్ రాస్తామని డిఆర్ఓ ఆర్డీవో జాయింట్ ఎంక్వ యిరీ జరిపిస్తామని తెలిపారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో కెవిపి ఎస్ నాయకులు బి. రఘురాం మోజెస్, మాల సంఘాల జేఏసీ నాయకులు తుల్లిబిల్లి అశోక్, ఏడుకొండలు, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దారా అంజయ్య, సీనియర్ దళిత నాయకులు కరువాది సుబ్బారావు, దాసరి సుందరం మేడిది రవి న్యాయవాలు నూక తోటి రవికుమార్, రాఘవులు, ఓపిడిఆర్ సుధాకర్, నల్లపు కోటి తిరుపతి స్వామి అబ్రహం, యానాది సంఘం నాయకులు జీవరత్నం తదితరులు ఉన్నారు.

# క్రీడాకారులు గెలుపు ఓటములను స్ఫూర్తిగా తీసుకోవాలి





ముండ్లమూరు, మేజర్‌న్యూస్: క్రీడాకారులు గెలుపు ఓటములను క్రీడా స్ఫూర్తితో తీసుకోవాలని దర్శి నియోజకవర్గం తెలుగు రైతు అధ్యక్షులు మేదరమెట్ల వెంకటరావు అన్నారు. ముండ్లమూరు లోనే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఈ నెల 5వ తేదీ నుండి జిల్లాస్థాయి క్రికెట్ పోటీలను టిడిపి నాయకులు బేతపూడి రామారావు, మేదరమెట్ల వెంకటరావు, తాతపూడి నాగేశ్వరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పోటీల్లో సుమారు 61జట్లులు పాల్గొన్నారు. క్రీడాకారులకు ప్రేక్షకులకు ఎటువంటి ఇబ్బందులు తలచుకున్న నిర్వాహకులు చర్యలు తీసుకున్నారు. క్రీడా ప్రాంగణం నందు సోమవారం విజయతలైన జట్టులకు బహుమతు లను అందజేశారు. విన్నర్ గా మెగాప్రిన్స్ యూత్ ముండ్ల మురుజట్టు నిల్వగా, రన్నర్‌గా రమణాల పాలెం జట్టు నిలిచింది. మూడో ప్రైజు చేగువేరా నాయుడుపాలెం జట్టు గెలుచు కుంది. మొదటి ప్రైజ్ 25 116 రూపాయలను టిడిపి నాయకులు బేతపూడి రామారావు, రావూరి దుర్గాప్రసాద్ అంద జేశారు. ద్వితీయ బహుమతి 15116 రూపా యలను మాజీ సర్పంచ్ మేదరమెట్ల వెంకట్రావు అచ్చియ్య అందజేశారు. మూడో ప్రైజ్ 10116ను తాతపూడి నాగేశ్వరావు అందజేశారు. క్రీడాకారు లకు టీ షర్టులను టిడిపి యువ నాయకులు కుమ్మెత్త పేరారెడ్డి అందజేశారు.

# విశ్వకర్మ లెజెండ్ అవార్డు అందుకున్న సిద్ధు వెంకట సుబ్బారావు



పంగులూరు, మేజర్‌న్యూస్:మండలంలోని ముప్పవరం గ్రామానికి చెందిన సిద్ధు వెంకట సుబ్బారావు హైదరాబాద్‌లో విశ్వకర్మ లెజెండ్ అవార్డ్ అందు కున్నారు. హైదరాబాద్ బాగ్ లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆదివారం విశ్వకర్మ నాలెడ్జిసెంటర్ తొమ్మిదవ వార్షికోత్సవ సందర్భంగా వ్యవస్థాపక చైర్మన్ విశ్వనాదుల పుష్పగిరి ఆధ్వర్యంలో రెండు తెలుగు రాష్ట్రాలలో వున్న వివిధ రంగాలలో ప్రతిభ కనబచిన వారికి విశ్వకర్మ లీడర్, విశ్వకర్మయంగ్ లీడర్, విశ్వకర్మ లెజెండ్ అవార్డ్స్ ప్రధానోత్సవం నిర్వహిం చారు. సేవా, సామాజిక రంగం,, వృత్తిపరంగా పలు రకాల సేవలను చేస్తున్న సుబ్బారావు సేవల గుర్తించి వారికి విశ్వకర్మ లెజెండ్ అవార్డు అందించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ క్రైమ్ బ్రాంచ్ తెలంగాణ స్టేట్ కె.కిరణ్‌కుమార్ చేతుల మీదగా విశ్వకర్మ లెజెండ్ అవార్డు ను అందుకున్నారు. ఈ అవార్డ్స్ ప్రధానోత్సవానికి తెలంగాణ అధ్యక్షులు శ్రీఆకారం శ్రీనివాసాచారి ప్రధాన కార్యదర్శి సోలెటి ప్రభాకారాచారి కొండపి గణేష్ బాబు, శ్రీవిశ్వకర్మ సేవాట్రస్ట్ ప్రధానకార్యదర్శి తక్కెళ్ళ పాటి నాగేంద్రప్రసాద్ తదితరులు పాల్గొని సిద్ధు వెంకటసుబ్బారావును అభినందిం చారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ తన సేవలను గుర్తించి అవార్డు అందించిన కమిటీ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ అవార్డు ద్వారా సమాజానికి చేసే సేవలను మరింత విస్తృతం చేస్తామని తెలిపారు.

# మహిళలకు స్ఫూర్తి సాధ్వి అహల్యా భాయ్

## – గో సంఘంలో ప్రేరణాత్మక సమావేశంలో బిజెపి నాయకురాలు బి.విజయరావు

ఒంగోలు, మేజర్‌న్యూస్: భారత దేశంలో వినతికెక్కిన రాజులతో పాటు ఎందరో మహారాణులు సైతం దేశాన్ని సస్యశ్యామలంగా, శత్రు దుర్భేద్యంగా ప్రజాహితంగా ఏలిన వారు ఎందరో ఉన్నారు. వారిలో అగ్రగణ్యులు సాధ్వి అహల్య భాయి ఒకరిని, 300 సంవత్సరాల క్రితం ఇండోర్ రాజధానిగా 30 సంవత్సరాల పాటు ఏకచక్రాధిపత్యముగా రాజ్యపాలన చేసిన రాజమాత సాధ్వి అహల్య భాయి అని శ్రీగిరి గిరి ప్రదక్షిణ కమిటీ అధ్యక్షులు రాధా రమణ గుప్తా జంధ్యం తెలిపారు. ఆదివారం సాయంత్రం అహల్య భాయి త్రిశత జయంతి ఉత్సవాల కోకన్వీనర్ బి.విజయరావు అధ్యక్షతన స్థానిక బాపూజీ గోశాల నందు ఏర్పాటు చేసిన అహల్య భాయి జయంతి పక్షోత్సవాల సమావేశంలో ముఖ్య అతిధిగా విచ్చేసిన రాధారమణగుప్తా మాట్లాడుతూ దైవభక్తి కలిగి, సాటి ప్రజలు సుఖశాంతులతో జీవించాలని అహల్య భావించేవారన్నారు. కార్యక్రమంలో భాగంగా అహల్య బాయ్ విగ్రహాన్ని ప్రభుత్వ అనుమతితో అమ్ము ఫౌండేషన్ ద్వారా ఒంగోలు నగరంలో నెలకొల్పటానికి ప్రభుత్వ అధికారులకు వినతి పత్రం అర్పించడం జరిగినదని అమ్ము ఫౌండేషన్ వ్యవస్థాపకులు, భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చాజిల్లా ప్రధాన కార్యదర్శి బి.విజయరావు తెలిపారు. ఈసమావేశంలో భారతీయజనతాపార్టీ ప్రకాశం జిల్లామీడియాకన్వీనర్ ధనిశెట్టి రాము, జిల్లాకార్యదర్శి తీగల సత్యవతి, మండలఅధ్యక్షురాలు దేవరపల్లి శ్రీలక్ష్మి, శ్రీబాపూజీ గోసంఘం కోశాధికారి నరసింహారావు, చేవూరి వాసు, గాయత్రి పరివార్ సభ్యులు కోట లక్ష్మి, రజిని కుమారి, కోటా ప్రసాదు, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ భూములు అక్రమిస్తే కఠినచర్యలు: తహశీల్దార్




సి.ఎస్.పురం, మేజర్ న్యూస్: మండలంలో ప్రభుత్వ పశువుల బీడుభూములు ప్రభుత్వ పోరంబోకు భూములు ఆక్రమి ంచుకున్న యెడల ఆక్రమణ దారులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని తహ శీల్దార్ పి.వెంకటేశ్వర్లు తెలి పారు. సోమవారం మండలం లోని వెంగనగుంట పంచాయతీ వీరనాంచీపురం రెవెన్యూపరిధిలో సర్వే నెంబర్లు 1నందు 370ఎకరాల 70సెంట్లు, 2నందు 26.93సెంట్లు, 27 నందు 10.28సెంట్లు, 31నందు 35.80సెంట్లు, 32నందు 28.20సెంట్లు, 58నందు 100ఎకరాల 45సెంట్లు ప్రభుత్వ భూములకు సంభందించి తహ శీల్దార్ పి.వెంకటేశ్వర్లు ఆదేశాలమేరకు వీఆర్వో తిరపతయ్య హెచ్చరిక బోర్డు లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తెలిపిన సర్వేనెంబర్లను ఎవరైనా ఆక్ర మించుకుని భూములలో ప్రవేశించిన యెడల చట్టపరమైన కఠినచర్యలు తీసు కుంటామని తహశీల్దార్ హెచ్చరిస్తూ బోర్డులు ఏర్పాటు చేసినట్లు వీఆర్వో తెలి పారు. ఈ సందర్భంగా మండల తహశీల్దార్ వెంకటేశ్వర్లును హెచ్చరిక బోర్డు లపై సంప్రదించగా గ్రామానికి చెందిన కొందరు ఆక్రమించుకుని భూములు సాగుచేయడానికి ప్రయత్నిస్తున్నట్లు గ్రామస్థులు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

# బాలికపై అత్యాచారానికి యత్నించిన వ్యక్తి అరెస్ట్




కంభం, మేజర్‌న్యూస్: మండలంలోని జంగంగుంట్ల గ్రామానికి చెందిన ఓ మైనర్ బాలికను అదే గ్రామానికి చెందిన మునిగేటి శరవయ్య అనే వ్యక్తి అత్యాచారం చేసేం దుకు ప్రయత్నించాడు. తల్లి దండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ నరసింహారావు కేసు నమోదు చేసి నిందితుడిని రిమాండ్‌కు తరలిస్తున్నట్లు సోమవారం ఓ ప్రకటన విడుదల చేశారు. కొద్ది రోజులుగా బాలిక పట్ల నిందితుడు ఫోన్‌లో అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నాడని తల్లితండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

# కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన పానెం చిన్నహనిమిరెడ్డి



సంతమాగులూరు మేజర్ న్యూస్: అద్దంకి వైసిపి ఇంచార్జ్ పానెం చిన్న హనిమిరెడ్డి సోమవారం మండలంలో పర్యటించారు కొప్పరం గ్రామానికి చెందిన కార్యకర్త పేరం కోటేశ్వరరావు మాత్యమూర్తి ఇటీవల మృతి చెందగా సోమవారం ఆయన ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరిమర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు ఆయన వెంట ఈ కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ ఉట్ల నాగేశ్వరరావు ఆయా గ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోక్సో కేసులో 65ఏళ్ల వృద్ధుడికి 20ఏళ్ల జైలుశిక్ష



బాపట్ల, మేజర్‌న్యూస్: వేటపాలెం పోలీస్ స్టేషన్లో 2023లో నమోదైన పోక్సో కేసులో ముద్దాయి అయిన తిరుమల శెట్టి వెంకటేశ్వర్లు అనే 65 ఏళ్ల వృద్ధుడికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష, జరిమానా విధిస్తూ ఒంగోలు పోక్సో స్పెషల్ కోర్టు జడ్జి శైలజ సోమవారం తీర్పునిచ్చారు. అంతేగాక ఈ కేసులో బాధితురాలికి ప్రభుత్వ పక్షాన ఆరు లక్షల రూపాయల పరిహారం ఇవ్వాలని జడ్జి ఆదేశించారు. ముద్దా యికి శిక్ష పడేటట్లు చేసిన ప్రాసిక్యూషన్‌ను ఎస్పీ దూడీ అభినందించారు. ఈ సందర్భంగా ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. వేట పాలెం మండలం, గ్రామంలో తన తల్లిదండ్రుల తో పాటు నివాసం వుంటూ స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో 9 వతరగతి చదువుకుంటున్న 13 సంవత్సరాల మైనర్ బాలికను వారి ఇంటి సమీపంలో వుండే ముద్దాయి తిరుమలశెట్టి వెంకటేశ్వర్లు మాయ మాటలతో లోబరుచుకొని అత్యాచారానికి పాల్పడ్డాడు. ముద్దాయి నిర్వహిస్తున్న సిమెంట్ రాళ్ళ తయారీ ప్రదేశంలో ఆడుకోవడానికి వెళ్ళే మైనర్ బాలికపై పలుమార్లు అత్యాచారంకు పాల్పడ్డాడు. బాలిక కడుపునొప్పితో బాధపడుతుండడంతో ఆమె తల్లి స్థానిక ప్రవేటు ఆసుపత్రిలో చూపించగా ఆమె గర్భవతి అని తెలిసింది. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు ఆధారాలను పూర్తిస్థాయిలో కోర్టుకు సమర్పించడంతో ఒంగోలు పోక్సో కోర్టు తీర్పును వెలువరించింది.


# పర్యావరణ చైతన్య సదస్సులు జయప్రదం చేయండి

## పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే దామచర్ల




ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా వాలంటీర్ ఎన్విరాన్మెంటల్ ఆర్గనైజేషన్ నిర్వహిస్తున్న పర్యావరణ పరిరక్షణ చైతన్య సదస్సులలో ప్రజలంతా పాల్గొని జయప్రదం చేయాలని ఒంగోలు ఎంఎల్‌ఏ దామచర్ల జనార్దన్ పిలుపునిచ్చారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో మేయర్ గంగాడ సుజాత, కమీషనర్ వెంకటేశ్వరరావు, కార్పొరేటర్లు సమక్షంలో పర్యావరణ సదస్సుల పోస్టర్ ను ఆయన విడుదల చేసారు.జూన్ 5 ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగాజూన్5న గ్రీన్ వాక్, ఆరవ తేదీన ప్లాస్టిక్ వ్యతిరేక ప్రత్యామ్నాయ సదస్సు, ఏడవ తేదీన గ్రీన్ సైకిల్‌ర్యాలీ, ఎనిమిదవ తేదీ ప్రత్యామ్నాయ ఇంధన వనరుల సంరక్షణ సదస్సు, వాహన సెలవు దినం ఉంటుందని పర్యావరణసంస్థచైర్మన్ జి. వీరభద్రా చారి తెలిపారు. మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ గ్రీన్ ఒంగోలు సాధనకోసం ప్రజలు ముందుకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ వేమూరి సూర్యనారాయణ, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

# మండవ మురళీకృష్ణ నివాసానికి ఎమ్మెల్యే కుమారరాజ



ఒంగోలు, మేజర్‌న్యూస్ : సోమవారం మధ్యాహ్నం కృష్ణాజిల్లా పామర్రు శాసనసభ్యులు వర్ల కుమారరాజ మహానాడుకు వెళుతూ మార్గమధ్యంలో ఒంగోలులో ఆంధ్రప్రదేశ్ కమ్మవారి సేవా సమాఖ్య ట్రస్ట్ చైర్మన్ మండవ మురళీకృష్ణ నివాసానికి వచ్చారు. గత సంవత్సరం జరిగిన సాధారణ ఎన్నికల్లో మురళీకృష్ణ తన స్వంత నియోజకవర్గం పామర్రులో తన విజయానికి చేసిన కృషిని మరువలేని అందుకే స్వయంగా కలవటానికి వారి ఇంటికి వచ్చానని అన్నారు. ఈ సందర్భంగా మండవ మురళీకృష్ణ కుటుంబ సభ్యులు పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార రాజకి ఆతిథ్యం ఇచ్చి అనంతరం సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండవ సుబ్బారావు, దుగ్గినేని వెంకటరావు,నంబూరి శ్రీరాములు, గోగినేని కిషోర్, రాయపాటి జగదీష్ మాదాల రవి, మన్నం అంజయ్య, చుంచు వాసు బాబు తదితరులు ఉన్నారు.

# తెలుగు తమ్ముళ్లకు వసతి ఏర్పాటు: గొట్టిపాటి లక్ష్మి



దర్శి, మేజర్‌న్యూస్:మహానాడుకు వెళ్లే దర్శి నియోజకవర్గ టీడీపీ కుటుంభ సభ్యులకు వసతిని డాక్టర్ లక్ష్మి ఏర్పాటు చేయించారు. కడప పట్టణంలో హెచ్‌ఆర్ కన్వెన్షన్ హాల్ నందు దర్శి టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ఆధ్వర్యంలో వసతి ఏర్పాట్లుచేశారు. 27న సాయంత్రం అల్పాహారం, 28న ఉదయం అల్పాహారం, రాత్రికి భోజన వసతి, 29న ఉదయం అల్పాహారం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. దర్శి నియోజకవర్గంలోని టిడిపి శ్రేణులు వినియోగించుకోవాలని డాక్టర్ లక్ష్మి కోరారు.

# కడపకు తరలిన దర్శి పసుపు సైన్యం



దర్శి, మేజర్‌న్యూస్: పట్టణంలోని గడియార స్తంభం దగ్గర వద్ద గల దారం సుబ్బా రావు ఆఫీస్ నందు దర్శి టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ కడియాల లలిత సాగర్ టిడిపి శ్రేణులతో మహానాడుకు ప్రతి ఒక్కరూ రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దర్శి మార్కెట్ యార్డ్ చైర్మన్ దారం నాగవేణి – సుబ్బారావు, దర్శి మండల పార్టీ అధ్యక్షులు మారెళ్ళ వెంకటేశ్వర్లు, టౌన్ పార్టీ అధ్యక్షులు చిన్న, క్లస్టర్లు, టిడిపి నాయకులు బడే, వెనుబాబు, తెల్లయ్య, నియోజకవర్గంలోని వివిధ హోదాలో ఉన్న ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ప్రజల అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించాలి

## నిర్ణీత గడువులో సమస్యలను పరిష్కరించాలి

## 'మీకోసం'లో జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్‌అన్సారియా అధికారులకు ఆదేశం



ఒంగోలు, మేజర్‌న్యూస్: 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'లో వచ్చే అర్జీలపై సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించి సత్వరమే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని గ్రీవెన్స్ హాల్లో నిర్వహించిన 'మీ కోసం' కార్యక్రమంలో జాయింట్ కలెక్టరు ఆర్. గోపాలకృష్ణతో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. వీటిని ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ సత్వరం పరిష్కరించేలా ప్రత్యేక శ్రద్ద చూపాలని ఆమె ఆదేశించారు. మీకోసం కార్యక్రమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్న నేపథ్యంలో అర్జీదారుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. ప్రతి ఒక్క అర్జీపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి, వాటికి అర్థవంతమైన సమాధా నం ఇస్తూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అర్జీలను నిర్దేశించిన గడువులోపు పరిష్కరించాలని, ఎట్టి పరిస్థితిల్లోనూ అర్జీలు పెండింగ్ ఉండరాదని అధికారులకు స్పష్టం చేశారు. అధికారులు ప్రతి రోజు లాగిన్ అయి ఆన్‌లైన్‌లో వచ్చిన వినతులను చూడాలని, రీ ఓపెన్ కేసులు రాకుండా చూడాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్ర మంలో డిఆర్వో బి.చినఓబులేసు, స్పెషల్ డిప్యూటి కలెక్టర్లు కుమార్, శ్రీధర్, వరకుమార్, డిప్యూటి కలెక్టరు పార్ధసారధి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# టిడిపి మహానాడుకు తరలిరావాలి

## టిడిపి సమావేశంలో బి.వెంగయ్య, మన్నేపల్లి శ్రీనివాసులు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: టిడిపి ప్రతిష్టాత్మకంగా నిర్వహించే పసుపు పండుగ మహానాడును టిడిపి జాతీయ అధ్యక్షుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో మంగళవారం నుండి కడపలో చరిత్రలోనే నిలిచేలా నిర్వహిస్తున్నట్లు కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి నాయకత్వంలో మండలంలోని తెలుగుదేశం ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తరలివచ్చి విజయవంతం చేయాలని మండల టిడిపి అధ్యక్షుడు డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు(వెంగయ్య) ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, నాయకులు టిడిపి శ్రేణులను కోరారు. సోమవారం స్థానిక మండల టిడిపి కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం వ్యవస్థాపకులు, తెలుగుజాతిని విశ్వవ్యాప్తంగా పరిచయం చేసిన మహనీయులు, మాజీముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు పుట్టినరోజు సందర్భంగా ప్రతిసంవత్సరం మేనెల 27,28,29 తేదీలలో నిర్వహించే మహానాడు టిడిపి కూటమి ప్రభుత్వం ఘనవిజయం సాధించి అధికారం చేపట్టిన తరువాత కడపలో నిర్వహించే మహానాడును విజయవంతం చేయాలని అదేవిధంగా 29వ తేది గురువారం సాయంత్రం చరిత్రలో సరికొత్త రికార్డు సృష్టించేలా నిర్వహించే భారీబహిరంగసభకు మండలంలోని తెలుగుదేశం నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా పాల్గొనాలని టిడిపినాయకులు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండలటిడిపి అధ్యక్షుడు బి.వెంగయ్య, ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, క్లస్టర్ ఇంచార్జి యన్.సి.మాలకొండయ్య, నాయకులు ఏ.రామకృష్ణంరాజు, చెరుకుపల్లె వెంకటరెడ్డి, బత్తుల వెంకటాద్రి, కోటగిరి శ్రీనివాసులు, వెంకట కొండయ్య, ప్రసాద్, కాశయ్య, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ప్రజల ఫిర్యాదులకు సత్వరమే పరిష్కారం: ఎస్పీ

## జిల్లా పోలీసు 'మీకోసం'కు 73 ఫిర్యాదులు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రజా ఫిర్యాదులకు ప్రధమ ప్రాధాన్యత ఇచ్చి జాప్యం లేకుండా వేగిరమే పరిష్కారించాలని జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లాపోలీసు కార్యాలయంలో నిర్వహించిన మీకోసంకు 73 ఫిర్యాదులు వచ్చాయి. జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన పిర్యాదుదారులు వారి సమస్యల గురించి స్వేచ్ఛగా పోలీస్ అధికారులకు విన్నవించుకున్నారు. ఎస్పీ పిర్యాదులు గురించి సమగ్రంగా అడిగి తెలుసుకొని, వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. అందిన ఆయా ఫిర్యాదుల గురించి సంబందిత పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడి ఆయా ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, త్వరితగతిన పరిష్కారించి బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ఆయా ఫిర్యాదులపై తీసుకున్న చర్యలపై నివేదిక కూడా ఇవ్వాలన్నారు. సమస్యల పరిష్కారం కొరకు పోలీసు స్టేషన్లు, కార్యాలయాలకు వచ్చు పిర్యాదుదారులతో పోలీసు అధికారులు మరియు సిబ్బంది మర్యాదగా వ్యవహరించి చట్ట పరిధిలో వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఎస్పీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్బి డిఎస్పీ సురేష్ బాబు, సిసియస్ ఇన్స్పెక్టర్ జగదీష్, ఒంగోలు ట్రాఫిక్ సీఐ పాండు రంగారావు, డీటీసి ఇన్స్పెక్టర్ షమీముల్లా, ప్రజా సమస్యల పరిష్కార వేదిక, యజిపాడు పియస్ ఎస్సై రజియా సుల్తాన్, సిబ్బంది పాల్గొన్నారు.



# మహానాడును విజయవంతం చేయండి

## – సమావేశంలో పువ్వాడి వెంకటేశ్వర్లు

పామూరు, మేజర్‌న్యూస్: కడపలో జరగనున్న తెలుగుదేశంపార్టీ మహానాడు కార్యక్రమాన్ని టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని టిడిపి పామూరు మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. కనిగిరి టిడిపి కార్యాలయంలో సోమవారం నియోజకవర్గ టిడిపి కార్యకర్తలతో సభ నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న పువ్వాడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈనెల 27, 28, 29 తేదీల్లో కడపలో జరగనున్న మహానాడుకు నియోజకవర్గ పరిధి నుంచి టిడిపి శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎయంసి చైర్మన్ యారవ రమా శ్రీనివాస్, టిడిపి నేతలు అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, గుంటుపల్లి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం



మార్టూరు, మేజర్‌న్యూస్: పూనూరు గ్రామంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని యోగా ఫర్ లక్ కార్యక్రమంలో భాగంగా వేణుగోపాల స్వామి దేవాలయం, సచివాలయంలో యోగా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ జి.అంజమ్మ, బాపట్ల జిల్లా యోగా ఇన్స్టక్టర్ మరియమ్మ, జోత్స్న పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 50 మందికి యోగా అభ్యాసం చేయించారు.